PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక


చదవండి..... చదివించండి....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571


ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 73, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 03 - మే - 2026 , వెల రూ.5/-

## మా నౌకా దళాలు సముద్రపు దొంగల్లా పనిచేస్తాయ్...

● హర్మూజ్ జలసంధి లో ఇరాన్ ఓడరేవుల పై అమెరికా దిగ్బంధనం కొనసాగుతోంది.



● ఇటీవల ఆ దేశానికి చెందిన నౌకల ను యూఎస్ దళాలు స్వాధీనం చేసుకున్నాయి.దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

హర్మూజ్ జలసంధి లో ఇరాన్ ఓడరేవుల పై అమెరికా దిగ్బంధనం కొనసాగుతోంది. ఇటీవల ఆ దేశానికి చెందిన నౌకల ను యూఎస్ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. మిగతా 2లో

## మళ్లీ అదే జరగొచ్చు.. ఇరాన్ కీలక వ్యాఖ్యలు

● అమెరికాతో మళ్లీ యుద్ధం జరగొచ్చంటూ ఇరాన్ సీనియర్ సైనిక అధికారి కీలక వ్యాఖ్యలు చేశారు.



● శాంతి చర్చలు నిలిచిపోవడంతో అమెరికాతో తిరిగి ఘర్షణ తలెత్తే అవకాశం ఉందన్నారు

టెహ్రాన్: అమెరికాతో మళ్లీ యుద్ధం జరగొచ్చంటూ ఇరాన్ సీనియర్ సైనిక అధికారి కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి చర్చలు నిలిచిపోవడంతో అమెరికాతో తిరిగి ఘర్షణ తలెత్తే మిగతా 2లో

## ఇరాన్‌పై భూతల దాడి చేయొద్దని ట్రంప్‌నకు పుతిన్ వార్నింగ్



● ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేయొద్దని, అలా చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వార్నింగ్ ఇచ్చారు.

ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేయొద్దని, అలా చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వార్నింగ్ ఇచ్చారు. మిగతా 2లో

## ఆకివీడు రామాలయం అంశం: రఘురామకృష్ణంరాజుపై మందకృష్ణ మాదిగ అసహనం



- ఆకివీడు రామాలయం స్థల వివాదంపై మందకృష్ణ అసహనం
- రఘురామ వైఖరి వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినే అవకాశం ఉందని విమర్శ
- రఘురామ వైఖరిని చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని వ్యాఖ్య

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులోని రామాలయం స్థల వివాదంపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రంగా స్పందించారు. ఈ వివాదంలో స్థానిక ఎమ్మెల్యే, మిగతా 2లో

## ఐకేర్ సెంటర్లతో గ్రామీణులకు ఎంతో మేలు

★ కోడెల లాంటి నాయకుడి సేవలు మరువలేనివని వ్యాఖ్య

★ దద్దోజనం తిని కూర్చోవడం కాదు!

★ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లారు.

★ ఇటీవల పవన్ కళ్యాణ్ సైనస్ సమస్యకు ముక్కుకు ఆపరేషన్ చేయించుకుని కోలుకుంటున్నారు.

★ ఆయనను పరామర్శించేందుకు చంద్రబాబు హైదరాబాద్‌లోని పవన్ నివాసాని వెళ్లారు.

★ పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని, ఆపరేషన్ అనంతరం జరుగుతున్న రికవరీ ప్రక్రియను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు.

★ గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేస్తున్న ఐ కేర్ సెంటర్లు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు.

★ అత్యాధునిక వసతులతో వీటి ఏర్పాటుతో గ్రామీణులకు అత్యుత్తమ వైద్య సేవలు అందుతాయని తెలిపారు.

**పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన చంద్రబాబు**

**మాజీ స్పీకర్ కోడెల జయంతి.. నివాళులర్పించిన చంద్రబాబు!**

**రూపాయి వైద్యుడిగా పేదలకు కోడెల సేవ చేశారు**

**రాజకీయాల్లో సైతం తనదైన ముద్ర వేశారని కితాబు**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లారు. ఇటీవల పవన్ కళ్యాణ్ సైనస్ సమస్యకు ముక్కుకు ఆపరేషన్ చేయించుకుని కోలుకుంటున్నారు. ఆయనను పరామర్శించేందుకు చంద్రబాబు హైదరాబాద్‌లోని పవన్ నివాసాని వెళ్లారు. మిగతా 2లో

## 'మంత్రులు సింగపూర్ వెళ్లి ఏం ఒరగబెట్టారు?'




- కూటమి ప్రభుత్వం బాధ్యత మరిచి బరితెగింపునకు దిగిందని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి విమర్శించారు.
- కూటమి ప్రభుత్వం చర్యలను ఎవరు ప్రశ్నించినా కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు.
- అమరావతి భవనాల సోకుల గురించి, మంత్రులు సింగపూర్ పర్యటన గురించి మాట్లాడితే కేసులు పెడతామని బెదిరిస్తారా? అని నిలదీశారు.

కూటమి ప్రభుత్వం బాధ్యత మరిచి బరితెగింపునకు దిగిందని వైఎస్సార్‌సీపీ మిగతా 2లో

## వైద్య ఆరోగ్య రంగానికి శాపంలా మారిన కూటమి ప్రభుత్వం

**ఆరోగ్యశ్రీ నిర్వీర్యం. ఆస్పత్రుల్లో వైద్య సేవలు శూన్యం**

- అన్నింటా విఫలమైన టీడీపీ కూటమి ప్రభుత్వం
- పబ్లిసిటీ ఫుల్.. పనితనం నిల్
- ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదు. పైగా 6 లక్షల పెన్షన్లు కోత!
- అమరావతి అద్దాలకే రూ.2,540 కోట్లా? ఇది దోపిడీ కాదా?
- వెన్నుపోటు పార్టీగా మారిన తెలుగుదేశం పార్టీ



టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా, ఒక్క హామీని నెరవేర్చకుండానే కేవలం ప్రచార ఆర్భాటాలతోనే కాలం గడుపుతోందని మాజీ మంత్రి విడదల రజిని వెల్లడించారు. ప్రతి నెలా ఒకటిన పెన్షన్ పంపిణీ మిగతా 2లో

## ఆధారాలతో సహా అన్నీ బయటపెడుతాం



అసెంబ్లి బడ్జెట్ సమావేశాల సందర్భంగా హ్యామ్ మోడల్ రోడ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని ఆధారాలతో సహా తాము బయట పెట్టామని మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడించారు.

ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ లో 25 టెండర్ లను ఎక్సెస్ టెండర్లతో కొందరికి మాత్రమే కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారని ఆనాడే చెప్పినట్లు తెలిపారు.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా హ్యామ్ మోడల్ రోడ్లలో మిగతా 2లో

## జీరో పేమెంట్ తో మే నెల విద్యుత్ బిల్లుల రాక

**లద్దాఖ్ ధర్మభూమి: అమిత్ షా**

- చేనేతల లోగిళ్లలో 'ఉచిత' కాంతులు
- గత నెల 1 నుంచి ఉచిత విద్యుత్ అమలు
- మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు
- మర మగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచితంగా అందజేత
- నేతన్నల కుటుంబాల్లో హర్షాతిరేకాలు
- 'ఉచిత విద్యుత్'తో ఆర్థిక మేలు



అమరావతి : ఇచ్చిన మాటకు కట్టుబడుతూ కూటమి ప్రభుత్వం నెరవేర్చిన హామీ నేతన్నల మిగతా 2లో

## మంత్రి లోకేశ్ పనితీరు చాలా బాగుంది



- పత్రికల్లో వచ్చే వార్తలను చూస్తోంటే సిగ్గేస్తోంది..
- ఏపీ విద్యశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరు చాలా బాగుందని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసించారు.
- ఈ ఏడాది పదోతరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకువచ్చారని కొనియాడారు. మిగతా 2లో

## మిమ్మల్ని రాజకీయంగా సమాధి చేయడం ఖాయం

- మావిగన్ పై చర్చతో బాబుకు నిద్రలేని రాత్రులు.
- అందుకే నోటికొచ్చినట్లు వైయస్.జగన్, వైయస్సార్సీపీపై నిందలు
- అమరావతి దోపిడీకి మాత్రం వేల కోట్లు.
- పేదల ఇళ్ల పట్టాల రద్దు దుర్మార్గం.
- ఇది అరాచక పాలన.
- జర్నలిస్టులపై అక్రమ కేసులు.
- చంద్రబాబు, లోకేష్ పతనం ఖాయం.
- ప్రశ్నిస్తే గొడ్డలి పార్టీ అంటారా?
- అమరావతి పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజల కష్టార్జితాన్ని విచ్చలవిడిగా దోచుకుంటోందని వైయస్సార్సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- అసెంబ్లీ భవనాల అద్దాల కోసం ఏకంగా రూ. 2,540 కోట్లు కేటాయించడంపై విస్మయం వ్యక్తం చేశారు.

**కృష్ణా నదిలా ప్రజల సొమ్మును పారిస్తున్న చంద్రబాబు**

**మెడికల్ కాలేజీలకు నిధులు లేవు.**

**'మావిగన్' భయంతో డైవర్షన్ పాలిటిక్స్.**



వైయస్సార్సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ భవనాల అద్దాల కోసం ఏకంగా రూ. 2,540 కోట్లు కేటాయించడంపై విస్మయం వ్యక్తం చేశారు. చదరపు

అమరావతి పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజల కష్టార్జితాన్ని విచ్చలవిడిగా దోచుకుంటోందని అడుగు నిర్మాణానికి రూ. 18,500 వరకు ఖర్చు చేయడం ఏ రకమైన పాలన మిగతా 2లో

## ఈ అద్భుత ఘనకార్యానికి గుర్తుగా దేశంలోని మ్యూజియంలలో మోదీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలి



- వాణిజ్య గ్యాస్ ధరల పెంపుపై ప్రధాని మోదీపై షర్మిల ఫైర్
- ఎన్నికల తర్వాత ప్రజలపై భారం మోపడం మోదీకి అలవాటు
- ఒకేసారి రూ. 993 పెంచి సామాన్యుల నడ్డి విరిచారని ఆరోపణ
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ మిగతా 2లో

## మా నౌకా దళాలు సముద్రపు దొంగల్లా పనిచేస్తాయ్...

దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై దిగ్బంధనాన్ని అమలు చేయడంలో యూఎస్ నౌకాదళాలు సముద్రపు దొంగల్ లా పనిచేస్తాయని అన్నారు.ఇరాన్ పై కొనసాగుతున్న దిగ్బంధనం అమెరికాకు మంచి వ్యాపారమని ట్రంప్ అన్నారు. తాము నౌకలను సీజ్ చేశామని, సరకు, చమురును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇది అత్యంత లాభదాయకమైన వ్యాపారమని, తాము పైరేట్స్ లాంటి వాళ్లమని వ్యాఖ్యానించారు. తాము ఇరాన్‌తో ఆటలు ఆడటం లేదని, ఈ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నామని అన్నారు. కాగా, అమెరికా దిగ్బంధనంవల్ల ఇరాన్‌కు దాదాపు 4.8 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో రూ.45 వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు పెంటగాన్ అంచనా వేసింది.దిగ్బంధనం అమల్లోకి వచ్చినప్పటి నుంచి చమురుతో సహా ఇతర నిషేధిత సరకులను రవాణా చేసేందుకు ప్రయత్నించిన 40 కిపైగా నౌకలను యూఎస్ దళాలు దారి మళ్లించాయని పెంటగాన్ తెలిపింది. దాంతో సుమారు 53 మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురు తీసుకెళ్తున్న 31 ట్యాంకర్లు గల్ఫ్‌లోనే నిలిచిపోయాయని పేర్కొన్నది.

## మళ్లీ అదే జరగొచ్చు.. ఇరాన్ కీలక వ్యాఖ్యలు

అవకాశం ఉందన్నారు. అమెరికా హామీలకు, ఒప్పందాలకు కట్టుబడి ఉండదని ఆధారాలు చూపిస్తున్నాయంటూ ఇరాన్ సైనిక కేంద్ర కమాండ్ సెంటర్ 'ఖతమ్ అల్-అంబియా'కు చెందిన మొహమ్మద్ జాఫర్ అసాదీ అన్నట్లు ఇరాన్ ఫార్స్ వార్తా సంస్థ పేర్కొంది. మరో వైపు, యుద్ధాన్ని పూర్తిగా ముగించడానికి ఇరాన్ తమతో కొత్త ప్రతిపాదన చేసిందని.. అయితే, అందులోని అంశాలపై తాను సంతృప్తి చెందడం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇరాన్ ప్రపోజల్ నచ్చలేదన్న ట్రంప్... అసలు ఈ ప్రపోజల్ ఏమిటి? అందులో పేర్కొన్న అంశాలేమిటి? అనేది ఆయన స్పష్టంగా చెప్పలేదు.ఇదిలా ఉండగా.. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రావడంతో ఇరాన్‌పై యుద్ధం ముగిసిపోయిందంటూ అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ చెప్పారు. 1973 నాటి చట్టం ప్రకారం.. ఇతర దేశాలపై 60 రోజులకు పైగా యుద్ధం చేస్తే అమెరికా కాంగ్రెస్(చట్టసభ) నుంచి ప్రభుత్వం తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధన నుంచి తప్పించుకోవడానికే ఇరాన్‌పై యుద్ధం ముగిసిందని ట్రంప్ ప్రభుత్వం వాదిస్తున్నట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు.ఇరాన్‌పై యుద్ధం విషయంలో ట్రంప్ ప్రభుత్వం కాంగ్రెస్ నుంచి ఇప్పటిదాకా ఎలాంటి అనుమతి పొందలేదు. పశ్చిమాసియాలో ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఘర్షణలు ముగిశాయని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు ఏప్రిల్ 7న అమల్లోకి వచ్చిన కాల్పుల విరమణ తర్వాత అమెరికా, ఇరాన్‌ల మధ్య దాడులు జరగలేదని గుర్తుచేశారు.

### ఇరాన్‌పై భూతల దాడి చేయొద్దని ట్రంప్‌నకు పుతిన్ వార్నింగ్

ఇరువురి మధ్య జరిగిన ఫోన్ సంభాషణ సందర్భంగా పుతిన్ ఈ హెచ్చరిక చేసినట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దాదాపు 90 నిమిషాలపాటు మాట్లాడుకున్నారు.దీనికి సంబంధించిన విషయాల్ని రష్యాకు చెందిన విదేశీ సలహాదారు యురి ఉషకోవ్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ట్రంప్, పుతిన్.. ఇరాన్ యుద్ధం, ఉక్రెయిన్ యుద్ధాలపై చర్చించారు. ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేయడం ప్రమాదకరమని, అలా జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్‌ను హెచ్చరించారు. మరోవైపు ఉక్రెయిన్‌పై కాల్పుల విరమణ అంశంలో ట్రంప్ సూచనను పుతిన్ స్వాగతించారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ ట్రంప్‌తో చెప్పారు.ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు అవసరమైతే మధ్యవర్తిత్వంలో సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూడా ట్రంప్‌తో పుతిన్ తెలిపారు. ఈ అంశంపై ట్రంప్ కూడా స్పందించారు. పుతిన్‌తో చర్చలు బాగా సాగాయని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించడంలో సాయం అందించేందుకు రష్యా సిద్ధంగా ఉందని ట్రంప్ అన్నారు. త్వరలోనే ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు రష్యా సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోందని ట్రంప్ అన్నారు. త్వరలోనే దీనిపై ప్రకటన వెలువడే అవకాశం ఉందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఆకివీడు రామాలయం అంశం:
### రఘురామకృష్ణంరాజుపై మందకృష్ణ మాదిగ అసహనం

అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు వ్యవహరిస్తున్న తీరును ఆయన తప్పుపట్టారు. అభివృద్ధి పేరుతో బలహీన వర్గాలను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు.ప్రస్తుతం ఈ అంశం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణలో ఉన్న నేపథ్యంలో, మందకృష్ణ మాదిగ ఆచితూచి స్పందించారు. కోర్టు తీర్పు వెలువడిన తర్వాతే తమ తదుపరి కార్యాచరణను, పూర్తిస్థాయి స్పందనను తెలియజేస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే, వెనుకబడిన వర్గాల ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఎవరు వ్యవహరించినా సహించేది లేదని తేల్చి చెప్పారు.కూటమి ప్రభుత్వ విజయంలో తమ వంతు పాత్ర ఉందని అన్నారు. రఘురామ వైఖరి వల్ల ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రఘురామ ప్రవర్తన వల్ల ప్రభుత్వానికి కీడు జరుగుతుందని, ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని ఆయన వెల్లడించారు.ఆకివీడు రామాలయం అంశంపై పై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ అంశంపై ప్రస్తుతం హైకోర్టు లో విచారణ జరుగుతున్నందున తీర్పు వెలువడిన తర్వాతే తమ పూర్తి స్పందనను తెలియజేస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే అభివృద్ధి పేరుతో వెనుకబడిన వర్గాలను, బలహీన వర్గాలను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని మందకృష్ణ హెచ్చరించారు. ఈ వివాదమంతా ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు చుట్టూనే తిరుగుతోందని తెలిపారు.కూటమి ప్రభుత్వ విజయంలో తాము ప్రధాన భాగస్వాములుగా ఉన్నామని మందకృష్ణ గుర్తు చేశారు. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా రఘురామ మాట్లాడటం సరికాదని ఆయన హితవు పలికారు. రఘురామ వైఖరి వల్ల ప్రభుత్వానికి కీడు జరిగే అవకాశం ఉందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని మందకృష్ణ తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని మందకృష్ణ స్పష్టం చేశారు.

## 'మంత్రులు సింగపూర్ వెళ్లి ఏం ఒరగబెట్టారు?'

అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం చర్యలను ఎవరు ప్రశ్నించినా కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. అమరావతి భవనాల సోకుల గురించి, మంత్రులు సింగపూర్ పర్యటన గురించి మాట్లాడితే కేసులు పెడతామని బెదిరిస్తారా? అని నిలదీశారు.తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ' వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరిని ఆటోలో తీసుకెళ్లడం కక్షపూరిత వైఖరికి నిదర్శనం. మంత్రులు సింగపూర్ వెళ్లి ఏం ఒరగబెట్టారు?, దీనికి సమాధానం చెప్పకుండా మంత్రులు ఎదురుదాడి చేస్తున్నారు. వ్యవసాయమే లేని సింగపూర్ లో వ్యవసాయం పై ట్రైనింగా?, పరిశ్రమల మంత్రి లేకుండా పారిశ్రామికీకరణ పై శిక్షణా?, చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానాల్లో జల్సాలు చేస్తున్నారు. పేదలకు ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వటానికి చేతులు రావు. కానీ వందల కోట్లు దుబారా చేస్తున్నారు. అమరావతిలో బిల్డింగులకు రూ.2540 కోట్లు ఖర్చు చేస్తారా?, దీనిపై ప్రశ్నిస్తే కేసులు పెట్టి వదిస్తారా?, పెద్దపెద్ద రాష్ట్రాల్లో కూడా చేయనంత అప్పులు చంద్రబాబు చేస్తున్నారు. డీజిల్, పెట్రోలు కొరతకు వైఎస్సార్‌సీపీనే కారణమంటారా?, క్యాబినెట్ మంత్రులకు కొద్దిగైనా సిగ్గు ఉండాలి. ఇంధన కృత్రిమ కొరత వెనుక రూ.150 కోట్ల స్కాం ఉంది.

## మంత్రి లోకేశ్ పనితీరు చాలా బాగుంది

ఏపీ విద్యశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరు చాలా బాగుందని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసించారు. ఈ ఏడాది పదోతరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకువచ్చారని కొనియాడారు. మాజీ ప్రధాని వాజ్‌పాయ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో నాలుగుసార్లు కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతి పదవులు స్వీకరించానని ప్రస్తావించారు. తన కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌లతో... వారి వ్యాపారాల్లో తాను కలగజేసుకోనని, తన రాజకీయాల్లోకి వారు రావొద్దనే గౌరవ ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని వెంకయ్యనాయుడు సూచించారు.శనివారం నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం గొలగమూడిలో ఆయన పర్యటించారు. శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి జీవిత చరిత్ర, విశ్వంభరుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేశ్ రెడ్డి, దీపావెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఆధ్యాత్మికత మానసిక ఉల్లాసాన్ని, ఆనందాన్ని కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించట్లేదని.. మొబైల్, టీవీలకు మాత్రమే సమయాన్ని కేటాయించడం సరికాదని పేర్కొన్నారు.

### ఈ అద్భుత ఘనకార్యానికి గుర్తుగా దేశంలోని మ్యూజియంలలో
## మోదీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలి

వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కేంద్ర ప్రభుత్వం మరియు ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఓట్ల కోసం వేషాలు కట్టి, ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజలపై 'బండ బాదుడు' మోపడం మోదీకి అలవాటుగా మారిందని ఆమె ఘాటుగా విమర్శించారుఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత కేంద్రం ఇచ్చిన అతిపెద్ద గిఫ్ట్ ఈ ధరల పెంపేనని షర్మిల ఎద్దేవా చేశారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై ఒకేసారి రూ. 993, 5 కిలోల సిలిండర్‌పై రూ. 549 పెంచిన ఘనత మోదీకే దక్కుతుందని ఆమె అన్నారు. కేవలం ఆరు నెలల్లోనే రూ. 1,513 పెంచడం దేశ చరిత్రలోనే ఇది తొలిసారి అని, ఈ ఏడాదిలోనే ధర 80 శాతం పెరిగిందని ఆరోపించారు. ఈ అద్భుత ఘనకార్యానికి గుర్తుగా దేశంలోని మ్యూజియంలలో మోదీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.ఈ ధరల పెంపు సామాన్యులకు వాతలు పెట్టడమేనని, బయట తినేవారిపై పెనుభారంగా మారుతుందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. టీ స్టాల్స్, చిన్న హోటళ్లు నడుపుకునే వ్యాపారుల జీవితాలను అగమ్యగోచరంగా మార్చారని, విద్యార్థులు, వలస కార్మికుల నడ్డి విరిచారని విమర్శించారు.

# ఐకేర్ సెంటర్లతో గ్రామీణులకు ఎంతో మేలు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పవన్ కళ్యాణ్ దంపతులు ఆతీయ స్వాగతం పలికారు.పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని, ఆపరేషన్ అనంతరం జరుగుతున్న రికవరీ ప్రక్రియను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సుమారు అరగంటకు పైగా సాగిన ఈ భేటీలో ఇరువురు నేతలు క్షేమ సమాచారాలతో పాటు రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, పరిపాలనా నిర్ణయాలపై కూడా చర్చించినట్లు సమాచారం.ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని పవన్ కళ్యాణ్ నివాసం వద్ద సందడి నెలకొంది. పవన్ కళ్యాణ్ సతీమణి అనా కొణిదెల ముఖ్యమంత్రికి మర్యాదపూర్వక స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వాములుగా ఉన్న ఈ ఇద్దరు అగ్రనేతల మధ్య జరిగిన ఈ భేటీ కీలకంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేస్తున్న ఐ కేర్ సెంటర్లు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. అత్యాధునిక వసతులతో వీటి ఏర్పాటుతో గ్రామీణులకు అత్యుత్తమ వైద్య సేవలు అందుతాయని తెలిపారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఫౌండర్ చైర్మన్ జీఎన్ రావు, దాత, ప్రముఖ పారిశ్రామికవేత్త జాస్తి వెంకట్ పాల్గొన్నారు. ఏడాదికి 50 వేల మంది అవుట్ పేషెంట్లకు వైద్యసేవలు, 5 వేల మందికి శస్త్ర చికిత్సలు చేసే సామర్థ్యంతో ఈ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు అభినందనీయమని ముఖ్యమంత్రి చెప్పారు. లాభాపేక్ష లేకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాల్లో ఎల్‌వీ ప్రసాద్ ఐకేర్ సెంటర్ల ద్వారా సేవలు అందించడం ఈ సంస్థ సేవాభావాన్ని తెలియజేస్తోందన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు సహకరించిన సువెన్‌లైఫ్ సైన్సెస్ సంస్థ చైర్మన్ జాస్తి వెంకట్‌ను సీఎం ప్రత్యేకంగా అభినందించారు.ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి, దివంగత నేత డాక్టర్ కోడెల శివప్రసాదరావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోడెల సేవలను స్మరించుకుంటూ సీఎం ఎక్స్ వేదికగా భావోద్వేగపూరిత పోస్ట్ చేశారు. వృత్తిరీత్యా వైద్యుడైన కోడెల, పేద ప్రజల పట్ల ఎంతో కనికరం చూపిస్తూ 'రూపాయి వైద్యుడి'గా సేవలందించి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేశారని చంద్రబాబు కొనియాడారు. కేవలం వైద్యుడిగానే కాకుండా, రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసిన కోడెల... సంఘవిద్రోహ శక్తులు, ఫ్యాక్షనిస్టులకు భయపడకుండా ధైర్యంగా ఎదురొడ్డి నిలిచిన ధీశాలి అని గుర్తు చేసుకున్నారు. పల్నాడు ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషిని, ఆయనకున్న దూరదృష్టిని ప్రశంసిస్తూ... కోడెల శివప్రసాదరావు లాంటి నాయకుడి సేవలు మరువలేనివని సీఎం తన సందేశంలో పేర్కొన్నారు.ఎన్నికల్లో కష్టపడి పనిచేసేది పార్టీ క్యాడరే.. వారిని పట్టించుకోకుండా ఇష్టమొచ్చినట్లు చేస్తానంటే ఉపేక్షించే ప్రశ్నే లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం కపిలేశ్వరపురంలో ఆ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులతో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. కార్యకర్తలను, నాయకులను విస్మరిస్తే గత పాలకులకు పట్టిన గతే మనకూ పడుతుందన్నారు. ఒక దశలో.. దద్దోజనం తిని కూర్చోవడం కాదు.. పార్టీ క్యాడర్‌నూ కాస్త పట్టించుకోండంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. కేవలం ఎమ్మెల్యే కుటుంబమే బాగుంటే సరిపోదని, పార్టీ కోసం పనిచేసిన వారి కుటుంబాలూ బాగుండాలని.. అప్పుడే పార్టీ బాగుంటుందన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధిని, పార్టీ చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది క్యాడరేనని, ఎన్నికల్లో ఓటర్లను బూత్‌ల దగ్గరకు తీసుకొచ్చేదీ వారేనని అలాంటి కార్యకర్తలను విస్మరించిన ఏ పార్టీ మనుగడ సాగించిన దాఖలాల్లేవని స్పష్టం చేశారు. ఇది ఒక్క పామర్రు ఎమ్మెల్యేను మాత్రమే దృష్టిలో పెట్టుకుని చెబుతున్న విషయం కాదని.. జిల్లాలోని ఎమ్మెల్యేలందరికీ వర్తిస్తుందని చెప్పారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో జరిగే పనులన్నీ వారి కుటుంబసభ్యుల పేరుతో చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఇటీవల అధిష్ఠానం దృష్టికి వెళ్లాయి. ఎమ్మెల్యేలు క్యాడర్‌ను పూర్తిగా విస్మరించారని, ఇదే పరిస్థితి కొనసాగితే స్థానిక ఎన్నికల్లో నెగ్గుకురాలేమని పలువురు పార్టీ నాయకులు టీడీపీ పెద్దలకు చెప్పారు. వాటిని దృష్టిలో పెట్టుకుని తాజాగా సీఎం ఎమ్మెల్యేల పనితీరును కార్యకర్తల సమక్షంలోనే ఎండగట్టారు. ఎమ్మెల్యే కుమార్‌రాజా పనితీరు 80 శాతం బాగుందని, మిగిలిన 20శాతం కూడా మెరుగుపరచుకోవాలని సూచించారు.

ముగ్గురికి బెస్ట్ మేనేజ్‌మెంట్, నలుగురికి శ్రమశక్తి అవార్డులు

పమిడిముక్కల సభలో ముఖ్యమంత్రి ముగ్గురికి బెస్ట్‌మేనేజ్‌మెంట్ అవార్డులు,నలుగురికి శ్రమశక్తి అవార్డులు అందజేశారు.

బెస్ట్ మేనేజ్‌మెంట్: కె.సుమంత్ (కృష్ణా జిల్లా, పెదఅవుటపల్లి),వి.వెంకట్ (కురుమద్దాలి) కె.అప్పారావు(ఒంగోలు)

శ్రమశక్తి: పి.పోతురాజు (ఎన్టీఆర్ జిల్లా, జయంతిపురం) కె.రామకృష్ణ (బాపట్ల జిల్లా, చీరాల), పిల్లా జ్యోతి (కృష్ణాజిల్లా, బొమ్ములూరు), ఎం.రవికుమార్ (కర్నూలు జిల్లా, ఒంటిపర్ల) విద్యుత్ శాఖలో సరఫరా లోపాలు, మెరుగైన విద్యుత్ సరఫరాకు ఏఐ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు.ట్రాన్స్‌ఫార్మర్లపై ఓవర్‌లోడ్ పడకుండా చూడాలని ఆదే శించారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక వాడ లు, హైస్పీడ్ రైల్ కారిడార్లు, ట్రిపుల్ ఆర్ వంటి అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో డిమాండ్‌కు తగిన విద్యుత్ సరఫరాకు అవసరమైన సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (రైతు డిస్కం)లో చేరికపై ఉద్యోగులు, సిబ్బందికి ఉన్న అపోహలు తొలగించాలని అధికారులకు సూచించారు. గ్రీన్‌ఎనర్జీ పాలసీలో భాగంగా ప్రాధాన్య క్రమంలో దరఖాస్తులు పెట్టుకున్న వారికి అనుమతులు వెంటనే ఇవ్వాలని చెప్పారు.భారీ డేటా సెంటర్లకు అవసరమైన అనుమతులు ఇవ్వాలని, సోలార్ పవర్‌పై స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టే 18 సోలార్ పవర్ ప్లాంట్ల (హైదరాబాద్ మినహా ఉమ్మడి తొమ్మిది జిల్లాల్లో.. జిల్లాకు రెండు చొప్పున) నిర్మాణానికి నోడల్ అధికారులను నియమించాలని సీఎం ఆదేశించారు. సోలార్ స్టవ్‌ల వినియోగంపై కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. సమీక్షలో ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్‌మిట్టల్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్.వి.పాటిల్, మూడో డిస్కం సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ పాల్గొన్నారు

# మిమ్మల్ని రాజకీయంగా సమాధి చేయడం ఖాయం

అని నిలదీసిన సజ్జల, ఇదంతా చంద్రబాబు తన అస్మదీయులకు సంపద సృష్టించేందుకు వేసిన 'నిరంతర దోపిడీ' ప్లాన్ అని ఆరోపించారు.వైయస్ జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' కాన్సెప్ట్‌కు ప్రజల్లో వస్తున్న సానుకూలతను తట్టుకోలేకనే చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మరోవైపు మెడికల్ కాలేజీలకు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని చెప్పే ప్రభుత్వం, అక్రమ లేఅవుట్లకు అనుమతులిస్తూ పేదల ఇళ్ల పట్టాలను రద్దు చేయడం గర్హనీయమన్నారు. అక్రమ కేసులతో జర్నలిస్టులను, ప్రతిపక్ష నేతలను వేధిస్తే చూస్తూ ఊరుకోమని, వైయస్సార్‌సీపీని గొడ్డలి పార్టీ అని పిలుస్తున్న చంద్రబాబు, లోకేష్‌లు గుర్తు పెట్టుకోవాలని.. మిమ్మల్ని రాజకీయంగా సమాధి చేసే శక్తి తమకుందని సజ్జల రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.అమరావతిలో భవిష్యత్తులో కట్టబోయే అసెంబ్లీ బిల్డింగుల అద్దాల కోసమే రూ.2540 కోట్లతో కాంట్రాక్టుకు రెడీ అయ్యారు. బిల్డింగ్ వర్క్, ప్లంబింగ్, డ్రైనేజీ వంటి పనులకు చదరపు అడుగుకి రూ.12 నుంచి రూ.14వేలు అనుకుంటే... రాను రానూ ఇది ఎంత పెరుగుతుందో చెప్పలేని పరిస్థితి. అదే టైంలో చంద్రబాబు ఆలోచనలకు రూపమిచ్చే మంత్రి నారాయణ మాట్లాడుతూ రూ.14 కాదు రూ.16వేలు కూడా కావచ్చు అని మరింత బరింతతెగింపు ప్రకటన చేశారు.ఇవాళ కేవలం అద్దాలకోసమే చెబుతున్న రూ.2540 కోట్లకు జీఎస్టీ కట్టాల్సిన అవసరం లేదు. అది కలిపితే కేవలం అద్దాల కోసం పెడుతున్న ఖర్చు రూ.3వేల కోట్లవుతుంది. రాజధానిలో నిర్మాణం చేపడుతున్న 52 లక్షల చదరపు అడుగులకి ఈ నిర్మాణ ఖర్చు కూడా కలుపుతుంటే... చదరపు అడుగునిర్మాణానికి రూ.18,500 వరకు ఖర్చవుతుంది. పది రోజులు తిరగకుండానే ప్రతిపక్షంలో ఉన్న వైయస్సార్‌సీపీ ఇదేరకమైన దోపిడీ, దేశంలో ఎక్కడ చూసినా చదరపు అడుగుకి రూ.4-5 వేలు దాటకపోతే ఇవేం ధరలు అని అడిగితే ఇవాళ మరింత అదనంగా ధర పెంచారు. ఈ గ్లాసులు, నిర్మాణా సామాగ్రి అంతా దిగుమతి చేసుకుంటున్నవే అని చెబుతున్నారు. అంటే వీటి ధర ఇంకా పెరిగే అవకాశముంది. పాలవాగును టవర్స్ మధ్యలో తిరుగుతూ కృష్ణానదిలో కలిపేలా డిజైనింగ్ చేస్తారట. ఆ డిజైనింగ్ కు ఇంకా రూ.వందో, రెండు వందల కోట్లో ఇస్తారు. అవి కూడా ఇంపోర్టెడే. వైయస్. జగన్ మోహన్ రెడ్డి గారు ప్రతిపాదించిన 'మావిగన్' (పీూ౦×+ూచీ) కాన్సెప్ట్ అమరావతి దోపిడీకి అడ్డుకట్టగా మారింది. లక్షల కోట్ల వృథా ఖర్చు కంటే, కేవలం 20 శాతం వ్యయంతో అద్భుత నగరం సాధ్యమన్న జగన్ గారి ప్రతిపాదనపై ప్రజల్లో సానుకూల చర్చ మొదలైందని, దీనిని తట్టుకోలేకనే కూటమి నేతలు, ఎల్లో మీడియా తప్పుడు కథనాలతో గగ్గోలు పెడుతున్నారు. కేవలం అమరావతి సెక్రటేరియట్ భవనాల అద్దాల కోసం రూ. 2,540 కోట్లను కేబినెట్ ఆమోదించడంపై ప్రజా ధనం దుర్వినియోగమే. చదరపు అడుగు నిర్మాణానికి రూ.12 నుంచి రూ. 14 వేల ఖర్చు ఉండగా, అదనంగా అద్దాల కోసం ఖర్చుతో కలిపి రూ. 18,500 వరకు చేరుతుందని, ఇది దేశ చరిత్రలోనే ఎక్కడా లేని దోపిడీ.ప్రయాణం సాగుతుందని స్పష్టం చేశారు. శ్రీకృష్ణుడు అధర్మంపై యుద్ధం చేసేందుకు మోగించిన యుద్ధభేరి 'పాంచజన్యం' స్ఫూర్తితో.. ఐదు ప్రధాన అంశాలతో తమ మేనిఫెస్టోను రూపొందించినట్లు కవిత వెల్లడించారు. ఈ ఐదు అంశాలే తమ పార్టీకి ప్రాణవాయువు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో 75 శాతం మంది ప్రైవేట్ విద్యపైనే ఆధారపడుతున్నారని, సామాన్యుడి ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యానికే ఖర్చవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే ప్రైవేట్ పాఠశాలల్లో చదివే వారికి కూడా వారు ఎంత వరకు చదువుతారో అంత వరకు పూర్తి ఉచిత విద్యను అందిస్తామని, దీనికి సంబంధించిన అన్ని ఆర్థిక లెక్కలు తమ వద్ద సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.క్యాన్సర్ వంటి మహమ్మారి సోకితే రూ. 3 లక్షలు లేక ప్రాణాలు వదులుకుంటున్న కుటుంబాలు తెలంగాణలో ఉన్నాయని కవిత అన్నారు. లైఫ్ స్పాన్ పెరగాల్సిన సమయంలో సరైన వైద్యం అందకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వచ్చాక ఎంత ఖర్చైనా సరే, ప్రభుత్వమే భరించి ప్రతి బిడ్డకు నాణ్యమైన వైద్యం అందిస్తుందని హామీ ఇచ్చారు. రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్ద ప్రాణాలు వదులుతున్నారని, మక్కా కుప్పపైనే రైతు చనిపోయిన ఘటన తనను కలచివేసిందని కవిత అన్నారు. ధాన్యం ఎగుమతి చేసేందుకు ప్రత్యేక కమిటీ వేసి రైతులకు మద్దతు ధరతో పాటు ఆత్మగౌరవాన్ని కల్పిస్తామన్నారు. యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడటం కాదని, ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. 18-45 ఏళ్ల లోపు యువతకు వారి ఐడియాలజీ ఆధారంగా రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు.

# వైద్య ఆరోగ్య రంగానికి శాపంలా మారిన కూటమి ప్రభుత్వం

పేరుతో ఏదో ఒక గ్రామంలో స్కిట్లు వేస్తూ, సెట్టింగ్స్ ఏర్పాటు చేసి, నానా హడావిడి చేస్తూ సీఎం చంద్రబాబు డ్రామా చేస్తున్నారని ఆమె ఆక్షేపించారు. జగన్‌గారి హయాంలో ఇచ్చిన 66.35 లక్షల పెన్షన్లలో 6 లక్షల పెన్షన్లను కట్ చేయడమే కాకుండా, ఇప్పటి వరకు ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వని అసమర్థ ప్రభుత్వం కూటమిదేనని చెప్పారు. వైయస్సార్‌సీపీని 'గొడ్డలి పార్టీ' అని విమర్శించే టీడీపీకి, వెన్నుపోటు పొడిచిన చరిత్ర తప్ప మరొకటి లేదని, త్వరలోనే ప్రజలు ఈ అరాచక పాలనకు చరమగీతం పాడతారని, పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి విడదల రజిని హెచ్చరించారు.దేశంలోనే ఒక ఆదర్శమైన పథకంగా గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన ఆరోగ్యశ్రీని ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. టీడీపీ కూటమి ప్రభుత్వంలో వైద్య ఆరోగ్య రంగం నాశనమై పోయింది. ఆరోగ్యశ్రీని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కిందకు తీసుకొచ్చి, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పగిస్తున్నారు. నాడు లక్షలాది మందికి ప్రాణదానం చేసిన ఆరోగ్యశ్రీ పథకం ఇప్పుడు ఈ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఉనికి కోల్పోతోంది. ఇంకా ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేయడమే కాకుండా, చివరకు అడ్డగోలుగా ఎల్‌ఓసీలు ఇస్తూ, వాటికి సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఆర్థిక సహాయం చేస్తూ, అందులో 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు.అలా ఒక చేత్తో ఇచ్చి, మరో చేత్తో లాక్కుంటున్నారు. ఇంకా ఆస్పత్రుల్లో వైద్యులు ఉండడం లేదు. మందులు, సూది, దూది కూడా లేని దౌర్భాగ్య స్థితి నెలకొంది.ఆరోగ్యశ్రీ బిల్లుల చెల్లింపుల కోసం నెట్‌వర్క్ ఆస్పత్రుల షూరిటీతో అప్పులు తేవడం ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ట. ఆరోగ్యశ్రీకి దాదాపు రూ.4 వేల కోట్ల బకాయి పెట్టి, ప్రజలను వైద్యానికి దూరం చేస్తున్నారు. వైయస్.జగన్ హయాంలో ఆరోగ్యశ్రీని దాదాపు 3300 ప్రొసీజర్స్ వరకు పెంచి ఏ పేదవాడికి కష్టం రాకుండా చేశారు. పథకంలో రూ.25 లక్షల వరకు పరిధి పెంచితే దాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టిస్తోంది.మరోవైపు ఏటా రూ.1000 కోట్ల చొప్పున 5 ఏళ్లు ఖర్చు పెడితే, నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు పూర్తవుతాయి. కానీ, చంద్రబాబు ప్రభుత్వం, ఆ పని చేయకుండా, నిధుల కొరత పేరుతో పీపీపీ అంటూ వాటిని తెగనమ్మే ప్రయత్నం చేస్తోంది.అమరావతిని తన స్వప్రయోజనాల కోసం ఒక 'అవినీతి కేంద్రం'గా మార్చిన చంద్రబాబు, అక్కడ భవనాల అద్దాల కోసం ఏకంగా రూ.2,540 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించడం దారుణం. అవే నిధులు ప్రజల ఆరోగ్యం, విద్య కోసం వెచ్చిస్తే పేదలకు మేలు జరిగేది. కానీ, చంద్రబాబుకు ప్రజల కష్టాల కంటే అమరావతి కాంట్రాక్టుల మీదనే ప్రేమ ఎక్కువ. అసెంబ్లీ భవనాల అద్దాల కోసం రూ.2,540 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించడంతో, అక్కడ భవనాల నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు ఏకంగా రూ.18,500కు చేరింది.

# జీరో పేమెంట్ తో మే నెల విద్యుత్ బిల్లుల రాక

కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది. ఉచిత విద్యుత్ పథకం అమలులో భాగంగా తొలి నెలలో జీరో పేమెంట్ విద్యుత్ బిల్లు రావడంతో చేనేతలు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తోంది. ఒకవైపు చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొచ్చేలా చర్యలు చేపడుతూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా పథకాలు అమలు చేస్తోంది. దీనిలో భాగంగా, గత నెల ఒకటో తేదీ నుంచి చేనేతలకు మేలు కలిగేలా కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా లక్షా నాలుగు వేల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందజేసేలా చర్యలు చేపట్టింది. మగ్గంపై నేసే నేతన్నలకు నెలకు 200 యూనిట్లు, మర మగ్గంపై నేసే నేతన్నలకు 500 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. ఉచిత విద్యుత్ పథకం అమలుతో చేనేత కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలిగింది. ఒకవైపు చేనేత రంగ అభివృద్ధికి ప్రణాళికలు అమలుచేస్తూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగించేలా పథకాలు అమలు చేస్తోంది. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందజేస్తోంది. ఏటా రూ.5 కోట్ల మేర త్రిఫ్ట్ ఫండ్ నిధులు కేటాయిస్తోంది. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తోంది. ఆప్కో ద్వారా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తోంది. ఆన్ లైన్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్లకే చేనేత ఉత్పత్తులను డోర్ డెలివరీ చేస్తోంది. 2,640 మంది చేనేత కార్మికులకు ముద్ర పథకం కింద రూ.24.43 కోట్లు అందచేసింది.గత నెల ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమల్లోకి రావడంతో, గడిచిన రెండ్రోజుల నుంచి గ్రామాల్లో చేనేతలకు విద్యుత్ బిల్లులను ట్రాన్స్ కో అధికారులు అందజేస్తూ వస్తున్నారు. జీరో పేమెంట్ విద్యుత్ బిల్లులు రావడంతో, చేనేతల ఆనందానికి అవధుల్లేకుండాపోయింది. బిల్లులు చెల్లించాల్సిన అవసరంలేదని ట్రాన్స్ అధికారులు చెబుతుండడంతో వారంతా మురిసిపోతున్నారు. చేనేత, విద్యుత్ శాఖాధికారులు సమన్వయంతో పనిచేస్తూ నేతన్నల ఉచిత విద్యుత్ పథకం విజయవంతానికి తమ వంతు పాత్ర పోషించారు. రాష్ట్రంలో 50,252 మగ్గం నేతన్నల కుటుంబాలను, 6,995 మరమగ్గం మీద నేసే కుటుంబాలను ఉచిత విద్యుత్ పథకం కింద అర్హులుగా గుర్తించారు. వారికి ఉచిత విద్యుత్ సరాఫరా చేశారు. మిగిలిన అర్హులకూ ఉచిత విద్యుత్ పథకం వర్తించేలా కృషి చేస్తున్నారు.ఉచిత విద్యుత్ తో మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, సంవత్సరానికి రూ.8,640లు లబ్ధి కలుగనుంది.

# ఆధారాలతో సహా అన్నీ బయటపెడుతాం

పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని ఆధారాలతో సహా తాము బయట పెట్టామని మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడించారు.ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ లో 25 టెండర్ లను ఎక్సెస్ టెండర్లతో కొందరికి మాత్రమే కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారని ఆనాడే చెప్పినట్లు తెలిపారు. తాము చెప్పిందే నిజమైందని, హ్యామ్ మోడల్ రోడ్ల టెండర్లో 25 శాతం ఎక్సెస్ తో టెండర్ వేశారని ఆరోపించారు. శుక్రవారం ఆయన ఈ అంశంపై మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. హ్యామ్ మోడల్ రోడ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని అన్నారు. ఆర్ అండ్ బీ లో రూ. 11 వేల కోట్లకు టెండర్ పిలిస్తే ఎక్సెస్ తో కలిసి దాదాపుగా రూ.15 వేల కోట్ల వరకు, పంచాయతీరాజ్ లో రూ.6 వేల కోట్లతో టెండర్ పిలిస్తే దాదాపుగా రూ.7 నుంచి రూ.8 వేల కోట్ల వరకు అవుతోందన్నారు. ఎక్సెస్ టెండర్ వల్ల రూ. 5 వేల కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుందన్నారు. హ్యామ్ మోడల్ రోడ్ల కోసం 60 శాతం బ్యాంకు నుంచి అప్పు తెచ్చి 30 ఇన్స్టాల్ మెంట్ లో 15 సంవత్సరాల పాటు వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. ఇలాంటి నిర్ణయాల వల్ల ప్రజల పై తీవ్రమైన భారంతో పాటుగా రాబోయే ప్రభుత్వాలపై ఊహించని భారం పడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా చేసే అప్పులతో పాటుగా, పరోక్షంగా అప్పులు చేస్తున్నాడని ఆరోపించారు. ఈ టెండర్ లలో 10 శాతం మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. ప్రాణహిత చేవెళ్ల కోసం మొబిలైజేషన్ అడ్వాన్సుల విధానాన్ని తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఇది జలయజ్ఞం కాదు ధనయజ్ఞం అని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి పోరాడాడని గుర్తుచేశారు. అప్పుడు అలా మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు మొబిలైజేషన్ అడ్వాన్సుల విధానాన్ని తెచ్చాడని ఎద్దేవా చేశారు.2014లో టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మొబిలైజేషన్ అడ్వాన్సులు విధానాన్ని రద్దు చేసినట్లు వెల్లడించారు. తమ హయంలో 5 శాతం కంటే ఎక్కువగా టెండర్ ఉంటే వెంటనే రీ కాల్ చేసేవాళ్ళమని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 25 శాతం టెండర్ ఎక్సెస్ వేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. ఎక్సెస్ టెండర్ లను వెంటనే రద్దు చేయాలని, టెండర్లన్నీ రీ కాల్ చెయ్యాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని కొల్లగొడుతోందని.. ఇదే విషయాన్ని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆధారాలతో సహా మేము వివరించామన్నారు. రేవంత్ రెడ్డి ఇవ్వాళ ఉంటాడు, రేపు పోతాడని... ఎక్సెస్ టెండర్ల వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానా పై భారం పడుతుందన్నారు. ఈ టెండర్లలో ఒక కంపెనీకి 15 టెండర్ లు దక్కబోతున్నాయని... త్వరలోనే ఆధారాలతో సహా అన్ని విషయాలు బయటపెడుతామని హెచ్చరించారు. ఆర్ అండ్ బీ లో రిటైర్ అయిన చీఫ్ ఇంజనీరింగ్ వెంకటేశ్వరరావు, పంచాయితీ రాజ్ చీఫ్ ఇంజనీర్ జోగారెడ్డి పదవి కాలం పొడిగించి ఈ టెండర్ల ప్రక్రియ కొనసాగిస్తున్నారని... ప్రధానమైన ఇంజనీరింగ్ లో ముఖ్యమైన అధికారులను ఎక్స్ టెన్షన్ చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అడ్వైజర్లు ఉండరని, ఎక్స్ టెన్షన్ ఉండదన్న సీఎం... అధికారంలోకి రాగానే ప్రధానమైన ఇంజనీరింగ్ శాఖలో అధికారులను ఎక్స్ టెన్షన్ ఇస్తున్నారని విమర్శించారు. ఆరోపణలు చేశారు. సెక్రటేరియట్ బిల్డింగ్ అద్దాల కోసం రూ. 2400 కోట్లు కేటాయించడమేంటని సజ్జల ప్రశ్నించారు. మెడికల్ కాలేజీల కోసం డబ్బులు లేవంటున్నారని, కానీ భవనాల కోసం ఇన్ని వేల కోట్లు ఖర్చు చేస్తారా అని ప్రశ్నించారు.అమరావతి భవన నిర్మాణాలను తన సంపద సృష్టికి చంద్రబాబు వాడుకోవాలనుకుంటున్నారని ఆరోపించారు. కృష్ణా నదిలా చంద్రబాబు భ్రమరాతికి నిధులు పారుతూనే ఉంటాయని ఎద్దేవా చేశారు. ప్రజలకు పని కొచ్చే పనులపై కేబినెట్ ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదన్నారు. కేబినెట్ నిర్ణయాలు విచిత్రంగా ఉన్నాయన్నారు.

## మోక్ష మార్గ సోపానాలు, అన్నమయ్య సంకీర్తనలు



ఒంగోలు, నేటి శుభోదయ ::: తొలి తెలుగు వాగ్గేయకారుడు ద్రావిడగమ సార్వభౌముడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్య 618 జయంతి వేడుకలు స్థానిక సంతపేట శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో కొలువైయున్న శ్రీమాన్ అన్నమయ్య విగ్రహ సన్నిధిలో శ్రీ తాళ్లపాక అనుమాచార్య సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నేత్రపర్వంగా జరిగాయి. కార్యక్రమం లో సమితి అధ్యక్షుడు ఐ మురళీకృష్ణ మాట్లాడుతూ అన్నమయ్య సాహిత్యం భక్తి సాహిత్య చరిత్రలో ఎల్లప్పుడూ నిలిచిపోతుందని పేర్కొన్నారు. మానవ జీవితం పరమ లక్ష్యమైనటువంటి మోక్ష సాధనకు అన్నమాచార్య 32వేల సంకీర్తనలు దోహదపడతాయని శ్లాఘించారు.



ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రవచనకారులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు మాట్లాడుతూ సకల వేదాలసారం, సకల మంత్రసారం అన్నమాచార్య సంకీర్తనలలో నిబిడీకృతమై ఉన్నదని పేర్కొన్నారు. జిల్లా విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు తూనుగుంట మల్లికార్జునరావు మాట్లాడుతూ అన్నమాచార్య సంకీర్తనలు సమకాలీన సమాజంలో శారీరక మానసిక రుగ్మతలకు ఔషధంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. దేవస్థానం అర్చకులు సుధాకర స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి అష్టోత్తర శతనామావళి, దివ్య మంగళ హారతి, విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా టిటిడి గాయకులు సుమధుర స్వరనిధి ఐ మురళీకృష్ణ, కె.త్రిపుర సుందరి, కే .పాండురంగనాథ్ తదితర గాయనీ గాయకులు ఆలపించిన గోవిందా గోవిందా కొండలలో నెలకొన్న, వేదం బివ్వని వెదకేడిని వంటి సంకీర్తనలతో గోవింద నామ బృంద గానంతో కార్యక్రమం ఆద్యంతం హృద్యంగా సాగింది. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షురాలు కే త్రిపుర సుందరి సభ్యులు రాధా రమణ గుప్త జంధ్యం, దామచర్ల ప్రసన్న కుమారి, డాక్టర్ ప్రసాదరావు, ఓ వి ఎస్ ప్రసాద్, సర్వేశ్వరరావు, పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

## వాణిజ్య సిలిండర్ ధర ఒకేసారి వేయి రూపాయలు పెంచడం దారుణం

**- పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరగవని ప్రకటించిన బిజెపి నేతలు తల ఎక్కడ పెట్టుకుంటారు - బీసీ నేత ధనుంజయ నాయుడు సూటి ప్రశ్న**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: వాణిజ్య సిలిండర్ ధర అమాంతం పెంచడం కాదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విమర్శించారు. శనివారం ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తికాగానే పెట్రోలియం ఉత్పత్తులు ధరలు పెంచుతారని ముందుగానే సిపిఐ పార్టీ, ప్రజా సంఘాలు ప్రజలను హెచ్చరించారని అనుకున్న విధంగానే వాణిజ్య సిలిండర్లు గతంలో మున్నెన్నడు లేని విధంగా ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజలపై తన అక్కసు వెళ్లదీసుకున్నదని ఇది సామాన్యులపై భారం మోపడమేనని మున్ముందు గృహ వినియోగదారులు ఉపయోగించుకునే సిలిండర్ ధరలు కూడా పెంచుతారని అలాగే పెట్రోల్ డీజిల్ పై కూడా ధరలు పెంచి పైశాచిక ఆనందం అనుభవిస్తారని తాజాగా పెరిగిన ధరల వల్ల ప్రధానంగా హోటల్లు రెస్టారెంట్లు చిన్న పెద్ద ఆహార వ్యాపారాలపై ఈ భారం పడదున్నదని ఇప్పటికే మూడుసార్లు పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు ఇప్పుడు గ్యాస్ ఖర్చులు పెరగడంతో మరింత ఒత్తిడి ఎదుర్కోవాల్సి వస్తుందని ఓట్లు వేసిన తర్వాత అసాధారణ రీతిలో భారాన్ని ప్రజలపై మోపడం తీవ్రమైన అన్యాయమని ఫిబ్రవరి నుంచి కేవలం 3 నెలల్లో సుమారు 1400 పెరిగిందని ఇది 81 శాతం పెరుగుదలని ఎన్నికల జిమ్మిక్కులో భాగంగా పెట్రోలు ఉత్పత్తుల ధరలు పెంచమని కేంద్ర మంత్రులు తరచూ ప్రకటనలు గుప్పిస్తూ వస్తున్నారని ఐదు రాష్ట్రాల ఎన్నికల మోయగానే మోడీ ప్రభుత్వం ఎల్పిజి సిలిండర్ల ధర పెంచడానికి ఏమాత్రం ఆలస్యం చేయలేదని ఇది మోడీ దిగజారుడు తనానికి నిదర్శనమని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పేద మధ్యతరగతి వర్గాలు ముఖ్యంగా బిజెపికి ఓటు వేసేవారు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని బిజెపికి ఓటు వేయడం అంటే తమపై తామె భారం వేసుకున్నట్లుగా భావించాల్సిన సమయం ఆసన్నమైందని ధరలు తగ్గేంతవరకు ప్రజలు ఉద్యమాల బాట పట్టాలని ఆయన కోరారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**




నంద్యాల, నేటి శుభోదయ ::: పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా ఉంటుందని, సీఎం చంద్రబాబు నాయుడు కూడా పేద రోగులను దృష్టిలో పెట్టుకొని సీఎం రిలీఫ్ కు ఎంపీ గా తాను సిఫారసు చేయగానే అవసరమైన నిధులు విడుదల చేయడం అభినందనీయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల బొమ్మలసత్రం లోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు.నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బోరెడ్డి వెంకట కృష్ణారెడ్డి కి రూ. 1,51,616 లు, నంద్యాల ఎస్ బి ఐ కాలనీకి చెందిన శివశంకవ రెడ్డికి రూ. 132,620 లునంద్యాల పట్టణం నడిగడ్డకు చెందిన ఎస్. మహబూబ్ బాషా కు రూ. 35,900 లు, గోస్పాడు మండలం దీబగుంట్ల కు చెందిన వై. ఓబులేసుకు రూ. 35914 లు, ఆళ్ళగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం, ఎరగుడిదిన్నె గ్రామానికి చెందిన ఎన్. తిక్క నవసమ్మ కు రూ. 42000 లు, కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామానికి చెందిన ఎం. ననాగ లింగమ్మ కు రూ. 32,324 లు, నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన సయ్యద్ షాహిదాకు రూ. 30514 లు, దొర్నిపాడు గ్రామానికి చెందిన సి.ఈశ్వరమ్మ కు రూ. 143490 లు, నంద్యాల నీలివీధికి చెందిన నాగ లక్ష్మమ్మ కు రూ. 60,000 లు, కర్నూలు శారదా నగర్ కు చెందిన జి. నార్దిని కి రూ. 40810 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. మా వినతిని మన్నించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు వెంటనే విడుదల చేసినందుకు, నిధుల విడుదలకు కృషి చేసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి భాధితులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు ఉన్నారు.

## "నేడు ఎమ్మెల్యే బొలిశెట్టి చేతుల మీదుగా స్విమ్మింగ్ పూల్ ప్రారంభం"




తాడేపల్లిగూడెం మే 2 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):: తాడేపల్లిగూడెం 32 వార్డు ద్వారకా నగర్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా పి4 లో భాగంగా నిర్మించిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మరియు దాతల సహకారంతో సి ఎస్ ఆర్ నిధులనుండి స్విమ్మింగ్ పూల్ నిర్మించడం జరిగింది. ఈ స్విమ్మింగ్ పూల్ ను నేడు ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమమునకు గౌరవ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మరియు వివిధ శాసనసభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు కావున ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు అందరు పాల్గొనాలని తెలిపారు.

## "విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు: ఎమ్మెల్యే బోలిశెట్టి"



తాడేపల్లిగూడెం మే 2 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) మంచి విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, అందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. స్థానిక విడిది కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ సంవత్సరం తాడేపల్లిగూడెం మండలంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు 80 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మంచి ఫలితాలు సాధించేదుకు అంకితభావంతో కృషి చేసిన ఉపాధ్యాయులను,విద్యాశాఖ అధికారులను, తల్లిదండ్రులను ఆయన అభినందించారు. వచ్చే సంవత్సరం 100 శాతం ఫలితాల కోసం కృషి చేయాలని కోరారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. పట్టణంలో జిల్లా పరిషత్తు హై స్కూల్ ఆవరణలో క్రీడా ప్రాంగణాన్ని అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి జ్యోతి మాట్లాడుతూ శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సహకారం, తల్లిదండ్రుల ప్రోత్సాహం,ఉపాధ్యాయులు,విద్యార్థుల శ్రమతో మంచి ఫలితాలు సాధించగలిగామని అన్నారు. తాడేపల్లిగూడెం మండలంలో మొత్తం 1235 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలకు హాజరయ్యారని, 979 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సంవత్సరం 80శాతం ఉత్తీర్ణత సాధించామని అన్నారు. 231మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని అన్నారు. కడకట్ల బీసీ గురుకుల పాఠశాల, మారంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల, కృష్ణాయ పాలెం పాఠశాలల్లో 100% ఫలితాలు సాధించారని అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధికంగా 29 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని వివరించారు. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు కోసం కృషి చేస్తామని ఆమె తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

**- ఉపాధిహామీ సిబ్బందిని హెచ్చరించిన ప్రోజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస విశ్వనాథ్**



దేవీపట్నం, నేటి శుభోదయ ::: గ్రామీణ సేవకుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధిహామీ పథం జిల్లాలో సక్రమంగా నిర్వహించాలని, సిబ్బంది అలసత్వం వలన శ్రామికులు నష్టపోయిన, ఉపాధి పనులు కల్పించకపోయినా కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని జిల్లా ప్రోజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలు మేరకు ఏజెన్సీ ప్రాంతంలో పని కావాలని అడిగిన ప్రతి గిరిజనులకు ఉపాధిహామీ పని కల్పించాలని అలాగే లక్ష్యం మేరకు జిల్లాలో రోజుకు, 90 వేల పనిదినాలు పనికల్పించి ఉపాధిహామీ పథకం అమలుకు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. శనివారం స్థానికంగా ఉన్న ఎం.జీ.ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన పీడీ శ్రీనివాస విశ్వనాథ్ పథకం విజయవంతంగా అమలు కోసం పలు సూచనలు చేసారు. సందర్భంగా పిడి శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి సహాయకులు గ్రామస్థాయి ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందురోజే గిరిజన శ్రామికులకు పనులకు రమ్మని సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలో కలెక్టర్ దినేష్ కుమార్ సుమారు 3 వేల పనులు మంజూరు చేసారని, వాటి విలువ 160 కోట్లని, ప్రతి గిరిజనుడకు సంవత్సరానికి 125 రోజులు పనికల్పించడని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా ప్రణాళికలు రూపొందించమని అన్నారు. ఉపాధిహామీ పనులలో జలధార పనులు అమలుకు ప్రాధాన్యత కల్పిస్తూ గిరిజన ప్రాంతంలో భూగర్భ జలాలు పెరగడానికి సాగునీటి సంఘాల సహకారంతో కార్యాచరణ సిద్ధం చేసామన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాలకలువు చెరువు పనులు పీడీ తనిఖీ చేసారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సల్మాన్ రాజు, ఏపీఓ వీది లక్ష్మీ నారాయణ, టిఏ మూడే కామేశ్వరావు, ఎఫ్ఏ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## కాంకేర్లో ఐఈడి పేలుడు- నలుగురు జవాన్లు మృతి

**- ఒకరికి / గాయాలు. ఆస్పత్రికి తరలింపు**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: మావోయిస్టు రహిత రాష్ట్రంగా చత్తీస్గఢ్ ను ప్రకటించిన తర్వాత మొట్టమొదటి సంఘటన కాంకేర్ జిల్లాలో జరిగింది. కాంకేర్ జిల్లాలోని చోటే బేతియా పోలీస్ స్టేషన్ పరిధిలో కోరస్ కొండ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా శనివారం ఉదయం జిల్లా రిజర్వుడు గాడ్స్ ( డిఆర్జి) జవాన్లు మందు పాత్రను గుర్తించి నిర్వీర్యం చేస్తుండగా పేలి ఇన్స్పెక్టర్ శుక్రాం బట్టి, కానిస్టేబుళ్లు కృష్ణ కొమర, సంజయ్ గఢ్పాలే, అక్కడికక్కడే మృతి చెందారు. పరమానంద్ కొమ్రె అనే కానిస్టేబుల్ కు తీవ్ర గాయలవడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో కానిస్టేబుల్ పరమానంద్ కొమ్రె చికిత్స పొందుతూ మృతి చెందాడు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ లో భాగంగా భద్రత దళాలు గాలింపు చర్యలు చేపడుతుండగా ఈ దుర్ఘటన జరగటం



శోచనీయమని డిఐజి సుందర్ రాజ్ పి పేర్కొన్నారు. ఈ సంఘటన పోలీసులు అనంతరం విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు సీఎం చంద్రబాబు పరామర్శ



హైదరాబాద్, అమరావతి, నేటి శుభోదయ ::: ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఇటీవల పవన్ కళ్యాణ్‌కు సర్జరీ జరగడంతో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. తగిన విశ్రాంతి తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## నాదెండ్ల భాస్కరరావు కుటుంబానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శ



హైదరాబాద్, ఏలూరు, నేటి శుభోదయ ::: అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతూ ఏప్రిల్ 22న మృతి చెందిన మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు దశ దిన కర్మ (పెద్ద కర్మ) కార్యక్రమం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరై నాదెండ్ల భాస్కరరావుకు ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం ఉదయం జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్ కి వెళ్ళిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భాస్కరరావు చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం నాదెండ్ల భాస్కరరావు కుమారుడు, ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ని, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## కూతురు పుట్టిన రోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం



యాడికి మే 02 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని రాయలచెరువు గ్రామంలో గల లీలావతి వృద్ధాశ్రమం నందు శనివారం దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. రాయలచెరువు గ్రామంలో గల న్యూ వికాస్ స్కూల్ కరస్పాండెంట్ నల్లబోతుల రామకృష్ణ, రజిత దంపతుల కూతురు సమన్విత పుట్టినరోజు సందర్భంగా రాయలచెరువులోని లీలావతి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేయటం జరిగినది. అనంతరం వృద్ధుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి వృద్ధుల అశీర్వాదం తీసుకోవటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అనిత, డ్రైవర్ రాముడు, రామాంజినమ్మ , జయమ్మ, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు...



## విలేఖరిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**డిమాండ్ చేసిన యాడికి ఎమ్మార్పీఎస్ నాయకులు**




యాడికి మే 02 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : చిత్తూరు జిల్లా వి.కోటలో జరిగిన విలేకరి హత్య చాలా దారుణమైనది. నిందితులను కఠినంగా శిక్షించాలని యాడికి ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ యాడికి మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు మాదిగ మాట్లాడుతూ సమాజంలో జరిగే ఎన్నో అసాంఘిక కార్యకలాపాలని, అన్యాయాన్ని అక్రమాలని వెలుగులోకి తెచ్చేది జర్నలిజం అని అలాంటి విలేకరిపై దాడి చేసి చంపడం దురదృష్టకరం అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభము జర్నలిజం అంటారు. అలాంటి జర్నలిస్టులకు రక్షణ కరువై ఇలాంటి హత్యలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి జరగకుండా హంతకుల్ని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర డిజిపి ని ప్రభుత్వాన్ని అనంతపురం జిల్లా యాడికి మండలం ఎమ్మార్పీస్ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ, మండల అధికార ప్రతినిధి చిటికల చిరంజీవి మాదిగ, వరున్ మాదిగ, భాస్కర్ మాదిగ,కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## వెలుగోడు లో ఎలుగుబంటి హల్చల్



నేటి శుభోదయ - వెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి నాగేంద్ర :వెలుగోడు సమీపంలో వన్ ఆర్ తూము పరిసరాల్లో శనివారం సాయంత్రం ఒక ఎలుగుబంటి కనబడినట్లు యువకులు చెప్పారు. అటుగా వెళ్లే ప్రజలు , యువకులు అప్రమత్తంగా ఉండాలని , అటవీ శాఖ అధికారులు ఎలుగుబంటి ని అడవిలోకి తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అటవీ శాఖ అధికారులకు కూడా సమాచారం తెలియడం తో వారు వెంటనే సంఘటన స్థలం లో ఎలుగుబంటి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రజలు కూడా వన్ ఆర్ తూము కాల్వ పరిసరాల్లోకి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వేసవి కాలం అయినందువల్ల ఎక్కడ త్రాగడానికి నీరు దొరకక కాల్వ వద్ద కు ఎలుగుబంటి వచ్చినట్లు పట్టణ అటవీ అధికారి గోపి తెలిపారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రత్యేక పూజలు



పులిచెర్ల, మే 2,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, దేవళం పేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి అత్యంత వైభవంగా నిర్వహించారు ఆలయంలో ఉదయం హోమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి అర్చనలు జరిపి ప్రత్యేకంగా అలంకరించి. పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారుఅన్న ప్రసాద వితరణ జరిపారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సాయంకాలం స్వామివారికి కల్యాణోత్సవం . అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు అనంతకుమారాచార్యులు స్వామివారి కల్యాణోత్సవాన్ని జరిపించారు. ఉభయదారులుగా కరణీకం వంశస్థులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉమాపతి పిళ్ళై, సుధాకర్ పిళ్ళై, రవి, ఆనంద, నరేష్, తులసి రామ్, కిషోర్, భక్తులు పాల్గొన్నారు..

నేటి శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## పది ఫలితాల్లో చరిత్ర సృష్టించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము -ప్రభుత్వ పాఠశాలల్లో చదివి టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థినులకు...ఎమ్మెల్యే రాము అభినందనలు.-విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతర పర్యవేక్షణ, సంస్కరణలు చక్కటి ఫలితానిచ్చాయి...**



గుడివాడ మే 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మన ప్రభుత్వ పాఠశాలల ఆడబిడ్డలు ఈరోజు చరిత్ర సృష్టించారని పదో తరగతి పరీక్షల్లో అద్భుత విజయం సాధించారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు.విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతర పర్యవేక్షణ, సంస్కరణలు చక్కటి ఫలితానిచ్చాయనీ ఆయన పేర్కొన్నారు.గుడివాడ నియోజకవర్గంలో ఎస్ఎస్సీ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులు సత్తా చాటారు. జిల్లా టాప్ ర్యాంకర్లను శనివారం రాజేంద్రనగర్‌లోని తన స్వగృహంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభినందించారు.592 మార్కులతో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ప్రథమ స్థానం సాధించిన వి. అక్షిత, 591 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన షేక్ జాస్మిన్, అమృత వర్షిని, 590 మార్కులతో తృతీయ స్థానం సాధించిన ప్రణీతను ఎమ్మెల్యే రాము మిఠాయిలు తినిపించారు.మన ప్రభుత్వ పాఠశాలల ఆడబిడ్డలు నేడు చరిత్ర సృష్టించారని,జిల్లా స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించడం మనందరికీ గర్వకారణమనీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు.ఈ విజయం వెనుక విద్యార్థినుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల పట్టుదల ఉందన్నారు. అన్నింటికీ మించి రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,దార్శనికత, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతర పర్యవేక్షణ, సంస్కరణలు ఉన్నాయన్నారు. మంత్రి లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందేలా తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈరోజు మన కళ్ల ముందు కనిపిస్తోందనీ,ఆయనకు నా తరఫున, నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు చెప్తున్నాను అన్నారు. అక్షిత, జాస్మిన్, అమృత, ప్రణీత మీరు నలుగురూ మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తూ బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించిన ఎమ్మెల్యే రాము,మీ చదువుకు, మీ భవిష్యత్తుకు నా సంపూర్ణ సహకారం ఎప్పుడూ ఉంటుందనీ,ఏ అవసరం వచ్చినా నేరుగా నన్ను కలవచ్చు అన్నారు.అయితే కొన్ని పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉండటం బాధాకరమని, దీనిపై విద్యాశాఖ అధికారులతో మాట్లాడి, ఎక్కడ లోపం జరిగిందో సమీక్షించి, వచ్చే ఏడాది 100శాతం ఫలితాలు వచ్చేలా ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు.ప్రభుత్వ బడి అంటే తక్కువ కాదు అని మన పిల్లలు నిరూపించారనీ, ఈ స్ఫూర్తిని కొనసాగిద్దామన్న ఎమ్మెల్యే రాము విద్యార్థులందరికీ మరోసారి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు,విద్యాశాఖ అధికారులు బాలాజీ, డేవిడ్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంచార జాతుల గౌరవప్రద జీవనమే లక్ష్యం

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



పెనుకొండ, మే 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాష్ట్రంలో ఉన్న సంచార జాతుల వారు గౌరవ ప్రదమైన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సంచార జాతులకు గుర్తింపు కార్డులతో పాటు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను పలువురు సంచార జాతులకు చెందిన ప్రతినిధులు శనివారం కలిశారు. తమ జాతులకు కుల ధ్రువీకరణ జారీ సమయంలో డీఎన్టీ అని పేర్కొంటూ నిర్ణయం తీసుకోవడంపై వారు ఆనందం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీల్లో అన్ని సామాజిక వర్గాల వారికి ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు తీసుకురావడమే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా సంచార జాతుల వారిని అన్ని విధాలా భరోసానిస్తోందన్నారు. సంచార జాతుల వారికి గుర్తింపు ప్రధాన సమస్యగా మారిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే గుర్తింపు కార్డుల జారీపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీపైనా చర్యలు తీసుకుంటామన్నారు. సంచార జాతుల అభివృద్ధి విద్యతోనే ముడిపడి ఉందన్నారు. సంచార జాతుల వారికి ఇళ్లు సహా పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తమ బిడ్డలను పాఠశాలలకు పంపించాలని సూచించారు. అంతకుముందు మంత్రి సవితను సంచార జాతుల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. మంత్రి సవిత ను కలిసిన వారిలో పూసల రవి, సి ఈశ్వర్ తేవర్, ముత్తు రామన్, మనీ కుమార్ తేవర్, పాండు దేవర్. పాండి తేవర్, శేఖర్ దేవ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యల పరిష్కారంపై సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాముకు నందివాడ టీడీపీ నేతల ధన్యవాదాలు

**-రైతు బాగుంటేనే ప్రభుత్వాలు మనుగడ సాగిస్తాయనీ... సీఎం చంద్రబాబు విశ్వాసం: మండల టిడిపి నాయకులు -దశాబ్దాలు భూ సమస్యల పరిష్కరించిన సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాములకు ధన్యవాదాలు: రైతులు -కూటమి హయాంలో భూ సమస్యలకు... సులభతర పరిష్కారం.**



గుడివాడ మే 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించడంపై నందివాడ మండల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రెస్ మీట్ నిర్వహించారు.శనివారం గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాత్రగడ్డ రవికుమార్, సీనియర్ నాయకులు మసిముక్కు వేణుగోపాల్, సింగాల రాధాకృష్ణ, ఉబ్బల వెంకటేశ్వరరావు పలువురు రైతులు పాత్రికేయులతో మాట్లాడారు.గత ఆరు ఏళ్లుగా మన రైతులు పడ్డ భూ కష్టాలు అన్నీ ఇన్నీ కావనీ, చుక్కల భూములు, 22ఏ నిషేధిత జాబితా, షరతుల గల పట్టాలు అంటూ రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చడంతో అమ్ముకోలేక, బ్యాంకు రుణాలు తీసుకోలేక రైతులు అనేక అవస్థలు పడ్డారన్నారు. రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చుక్కల భూములు, 22ఏ పట్టా భూములు, షరతుల గల పట్టాలను రాష్ట్రవ్యాప్తంగా నిషేధిత జాబితా నుండి తొలగించడం గొప్ప విషయం అన్నారు.దీంతో ఒక్క నందివాడ మండలంలోనే 1106 ఎకరాల భూముల రైతులకు ఎంతో మేలు జరిగిందనీ భూములపై వారికి సంపూర్ణ హక్కులు వచ్చాయని నాయకులు తెలిపారు.రైతు బాగుంటేనే ప్రభుత్వాలు మనుగడ సాగిస్తాయనీ' నమ్మే సీఎం చంద్రబాబు రైతుల భూ సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరిస్తున్నారు. గ్రామ సభల్లో చర్చించి, ఎవ్వరికీ ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా రైతుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం సంతోషకరమని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనాదిగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలపై గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రత్యేక చొరవ తీసుకొని, అధికారులతో సమీక్షించి పరిష్కార మార్గం చూపించారనీ, రైతుల పక్షాన నిలబడి సమస్యలు తీర్చిన ఎమ్మెల్యేకు నందివాడ మండల రైతుల తరఫున, టీడీపీ శ్రేణుల తరఫున నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు.దశాబ్దాల సమస్యలు పరిష్కారం కావడంతో రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారుమనీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే రాముకు మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పలువురు రైతులు పేర్కొన్నారు.మండల టిడిపి నాయకులు తోట వెంకటేశ్వరరావు, పామిడి పెంటయ్య, సింగవరపు బాబురావు, తిరుమలరెడ్డి, సూరపనేని సురేష్, జగన్, ఉబా నాగ రాజు,పలువురు రైతులు పాల్గొన్నారు.

# చేనేతల లోగిళ్లలో 'ఉచిత' కాంతులు

**-గత నెల 1 నుంచి ఉచిత విద్యుత్ అమలు.-మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు,మర మగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచితంగా అందజేత**

**-జీరో పేమెంట్ తో మే నెల విద్యుత్ బిల్లుల రాక- నేతన్నల కుటుంబాల్లో హర్షాతిరేకాలుఉచిత విద్యుత్'తో ఆర్థిక మేలు -సీఎం చంద్రబాబుకు , మంత్రి లోకేశ్ కు చేనేతల ధన్యవాదాలు**

**-నేతన్నలకు ఏడాది ఉపాధే లక్ష్యం : మంత్రి సవిత**



అమరావతి, మే 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఇచ్చిన మాటకు కట్టుబడుతూ కూటమి ప్రభుత్వం నెరవేర్చిన హామీ నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది. ఉచిత విద్యుత్ పథకం అమలులో భాగంగా తొలి నెలలో జీరో పేమెంట్ విద్యుత్ బిల్లు రావడంతో చేనేతలు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తోంది. ఒకవైపు చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొచ్చేలా చర్యలు చేపడుతూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా పథకాలు అమలు చేస్తోంది. దీనిలో భాగంగా, గత నెల ఒకటో తేదీ నుంచి చేనేతలకు మేలు కలిగేలా కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా లక్షా నాలుగు వేల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందజేసేలా చర్యలు చేపట్టింది. మగ్గంపై నేసే నేతన్నలకు నెలకు 200 యూనిట్లు, మర మగ్గంపై నేసే నేతన్నలకు 500 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. ఉచిత విద్యుత్ పథకం అమలుతో చేనేత కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలిగింది. ఒకవైపు చేనేత రంగ అభివృద్ధికి ప్రణాళికలు అమలుచేస్తూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగించేలా పథకాలు అమలు చేస్తోంది. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందజేస్తోంది. ఏటా రూ.5 కోట్ల మేర త్రిఫ్ట్ ఫండ్ నిధులు కేటాయిస్తోంది. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తోంది. ఆప్కో ద్వారా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తోంది. ఆన్ లైన్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్లకే చేనేత ఉత్పత్తులను డోర్ డెలివరీ చేస్తోంది. 2,640 మంది చేనేత కార్మికులకు ముద్ర పథకం కింద రూ.24.43 కోట్లు అందచేసింది.

### జీరో విద్యుత్ బిల్లుల రాక..

గత నెల ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమల్లోకి రావడంతో, గడిచిన రెండ్రోజుల నుంచి గ్రామాల్లో చేనేతలకు విద్యుత్ బిల్లులను ట్రాన్స్ కో అధికారులు అందజేస్తూ వస్తున్నారు. జీరో పేమెంట్ విద్యుత్ బిల్లులు రావడంతో, చేనేతల ఆనందానికి అవధుల్లేకుండాపోయింది. బిల్లులు చెల్లించాల్సిన అవసరంలేదని ట్రాన్స్ అధికారులు చెబుతుండడంతో వారంతా మురిసిపోతున్నారు. చేనేత, విద్యుత్ శాఖాధికారులు సమన్వయంతో పనిచేస్తూ నేతన్నల ఉచిత విద్యుత్ పథకం విజయవంతానికి తమ వంతు పాత్ర పోషించారు. రాష్ట్రంలో 50,252 మగ్గం నేతన్నల కుటుంబాలను, 6,995 మరమగ్గం మీద నేసే కుటుంబాలను ఉచిత విద్యుత్ పథకం కింద అర్హులుగా గుర్తించారు. వారికి ఉచిత విద్యుత్ సరాఫరా చేశారు. మిగిలిన అర్హులకూ ఉచిత విద్యుత్ పథకం వర్తించేలా కృషి చేస్తున్నారు.

### ఉచిత విద్యుత్ తో ఆర్థిక భరోసా

ఉచిత విద్యుత్ తో మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, సంవత్సరానికి రూ.8,640లు లబ్ధి కలుగనుంది. మరమగ్గం మీద నేసే కుటుంబానికి నెలకు రూ.1,800లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి కలుగనుంది. ఉచిత విద్యుత్ రూపంలో నెల నెలా ఆర్థిక భారం తప్పిందని, తమకు ఆర్థికంగా ఎంతో మేలు చేస్తోందని నేతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చినమాటకు కట్టుబడుతూ, ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు, కూటమి ప్రభుత్వానికి చేనేతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

### నేతన్నలకు 365 రోజులూ ఉపాధే లక్ష్యం

చేనేత కార్మికులకు గౌరవ జీవనం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. సగం ధరకే చీర, దోవతి నినాదంతో ఆనాడు అన్న ఎన్టీఆర్ చేనేత రంగానికి ఊపిరిపోస్తే, నేడు సీఎం చంద్రబాబు నేతన్నలకు ఆర్థిక మేలు కలుగజేసేలా పథకాలు రూపొందిస్తున్నారు. పెన్షన్లు, నూలుపై సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్ నిధులు, ముద్ర రుణాలు, 90 శాతం సబ్సిడీ ఆధునిక పరికరాలు అందజేత వంటి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ కల్పించేలా కూటమి ప్రభుత్వం పలు ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా మెగా టెక్స్ టైల్స్ పార్కులు, క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం. గత నెల ఒకటో తేదీ నుంచి అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకంతో నేతన్న కుటుంబాలకు మరింత లబ్ధి కలుగుతోంది. మగ్గం నేతన్నలకు ఏడాదికి రూ.8,640లు, మరమగ్గం నేతన్నలకు రూ.21,600 లబ్ధి కలుగుతోంది. చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించడమే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యం దిశగా వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నామని,ఉచిత విద్యుత్ తో నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పించిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు చేనేతల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా కూచిపూడి నృత్య ప్రదర్శన




విజయవాడ, మే 2 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శనివారం సాయంత్రం నిర్వహించిన 'ధర్మపథం' సాంస్కృతిక కార్యక్రమం భక్తులను అలరించింది. కాకినాడకు చెందిన శ్రీ బాలాత్రిపుర సుందరి కూచిపూడి నాట్య పాఠశాల కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభను నింపింది.నాట్య గురువులు బి. సత్యనారాయణ పర్యవేక్షణలో కళాకారులు పలు ఆధ్యాత్మిక అంశాలను అత్యంత అద్భుతంగా ప్రదర్శించారు.గణపతి ప్రార్థనతో (మూషిక వాహన) కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.అనంతరం 'బ్రహ్మాంజలి' నృత్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.'కామేశ్వరీ మహేశ్వరి' 'దుర్గా స్తుతి' వంటి ప్రదర్శనల ద్వారా అమ్మవారి వైభవాన్ని కళాకారులు తమ అభినయంతో ఆవిష్కరించారు.చివరగా అన్నమాచార్య కీర్తనలకు చేసిన నృత్య ప్రదర్శన భక్తుల ప్రశంసలు అందుకుంది.సహజసిద్ధమైన ముద్రలు, లయబద్ధమైన పాదఘట్టనలతో సాగిన ఈ కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులకు కనువిందు చేసింది. ప్రదర్శన అనంతరం కళాకారులను దేవస్థాన మర్యాదలతో గౌరవించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

## జన గణన చేసే యెన్యుమరేటర్లకు సహకరించండి. వి.యం.సి కమిషనర్, చీఫ్ సెన్సస్ ఆఫీసర్ ధ్యానచంద్ర



విజయవాడ, మే 2 (నేటి శుభోదయ):- జన గణన - 2027లో ప్రజలందరూ పాల్గొనాలని విజయవాడ నగరపాలక సంస్థ, చీఫ్ సెన్సస్ ఆఫీసర్ ధ్యానచంద్ర పిలుపునిచ్చారు. తొలిదశలో భాగంగా ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు ఇండ్ల గణన (జజుచీూఖూ-2027) జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి 3 రోజులు ఎన్యూమరేటర్లందరూ వారికి కేటాయించిన ప్రాంతాలను విస్తృతంగా తిరిగి పూర్తి అవగాహన తెచ్చుకుంటారని, ప్రతి ఒక ఎన్యూమరేటర్ వారికి కేటాయించినఅన్ని ఇండ్లను సందర్శించి ప్రజల నుండి వివరాలు స్వీకరిస్తారని, కావున ఇందులో ప్రజలు కీలకభాగస్వాములై ప్రక్రియను విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగణనలో తొలిసారిగా డిజిటల్ విధానం అందుబాటులోకి వచ్చిందని.. కీలకమైన జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొని విధిగాబిల్డింగ్ నంబరు, కుటుంబంలో మొత్తం సభ్యులు, ఇంటి యాజమాన్య స్థితి, తాగునీటికి ప్రధాన వనరు, ఇంటర్నెట్ సౌకర్యం, టీవీ సౌకర్యం ఇలా 34 అంశాలకు సంబంధించినవివరాలను ఎన్యూమరేటర్లకి తెలియపరిచి ఇండ్ల గణన ప్రక్రియ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏప్రిల్16 నుండి ఏప్రిల్ 30 వరకు పోర్టల్లోప్రజలు పొందుపరిచిన వివరాలకు సంబంధించి వారికి వచ్చిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐ.డి ని ఎన్యూమరేటర్లకి ఇచ్చిన తర్వాత వారు మీరు పొందుపరచిన వివరాలను చదివి వినిపించిన తరువాత ఏదైనా మార్పులు,చేర్పులు చేయవలసియున్న యెడల ఎన్యూమరేటర్లు సదరు వివరములు సరిచేసి వాలిడేట్ చేస్తారు. ఇండ్ల గణన, జనగణకు సంబంధించి ప్రజలు ఎటువంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ పథకాలకు జనగణకు ఎటువంటి సంబంధం లేదని కావున సరైన వివరాలను విధిగా ఎన్యూమరేటర్లకు తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ 30 రోజుల కార్యక్రమం సజావుగా సాగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసేలా సమీక్షించి ఇప్పటికే ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.ఈ నెల 1 నుండి 30 వరకు కలెక్టర్ వారి కార్యాలయములో జనగణన ప్రక్రియ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు కంట్రోల్ రూమ్ నెంబర్ 9154970454 అందుబాటులో ఉంటుందని ప్రజలు జనగణనకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్న యెడల పై నెంబర్ ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మీడియా పాత్ర కూడా కీలకమని పేర్కొన్నారు. ఇండ్ల గణనలో ప్రజలందరూ పాల్గొని దేశ ప్రగతి నిర్మాణం లో భాగస్వాములు కావాలని కోరారు.

## కరెంటోళ్ల జనబాట! వట్టి మాట పది నెలల నిర్లక్ష్యం

**నీటి సమస్యకు విద్యుత్ అడ్డంకి**



పులిచెర్ల, మే 2(నేటి శుభోదయ): చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మతుకువారిపల్లెలో ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడం వల్ల త్రాగునీటి సమస్య తీవ్రమైంది. గ్రామంలో సుమారు పది నెలల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ లోపం తలెత్తడంతో విద్యుత్ శాఖ అధికారులు దాన్ని మరమ్మతుల కోసం తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు తిరిగి అమర్చలేదు.ఇటీవల నిర్వహించిన కరంటోళ్ల జనబాట కార్యక్రమంలో గ్రామస్తులు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఎటువంటి చర్యలు కనిపించకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నీటి వనరులు సమృద్ధిగా ఉన్నప్పటికీ, ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడంతో బోర్‌వెల్లు పనిచేయక త్రాగునీటి కొరత ఏర్పడింది. ఒకే ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక భారం పడటంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి గ్రామస్తుల నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## సత్యనారాయణపురంలో ఉచితంగా పూల మొక్కల పంపిణీ




విజయవాడ, మే 2 (నేటి శుభోదయ):- వేసవికాలంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే ఉద్యానవనాలకు ముఖ్య కారణం మొక్కలేనని విజయవాడ నగర పాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్ అన్నారు. సత్యనారాయణపురం లో శనివారం సాయంత్రం కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు ఉచితంగా పూల మొక్కలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ మాట్లాడుతూ ప్రజలు కూడా ప్రతి ఇంట్లో మొక్కలను పెంచే అలవాటు చేసుకుని, వారి ఇంటిని ఆహ్లాదకరమైన వాతావరణంగా మార్చుకునే దిశగా విజయవాడ నగర పాలక సంస్థ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు కేవలం మొక్కలను పెంచడమే కాకుండా వారి సంరక్షణ చర్యలు కచ్చితంగా పాటించాలని తీసుకున్న ప్రతి మొక్క వారికి ఆరోగ్యకరమైన శ్వాస నందిస్తుందని కావున కేవలం మొక్కను పంపిణీ చేయడమే కాకుండా ప్రజలకు ఆరోగ్యాన్ని కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒన్ ఎర్త్ ఒన్ లైఫ్ ఫౌండర్ ఢ అడ్మిన్ శ్రీమతి లీలాకుమారి ఏలూరి తో పాటు మద్దిరాల కమలాకర్ రావు, వనిత, సరిత, హారతి, కృష్ణవేణి, మాధవి, వసంత, జ్యోత్స్న, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తూర్పులో ఇళ్ల పట్టాల మంజూరుకు సర్వే ప్రారంభం: ఎమ్మెల్యే గద్దె




**విజయవాడ, మే 2 (నేటి శుభోదయ):- తూర్పు నియోజకవర్గంలో కొండప్రాంతాలు, ఇతర ఆక్రమిత ప్రాంతాల్లో ఉన్నవారి స్థలాలకు పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సర్వే చేపట్టిందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. అశోక్ నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం తూర్పులోని కొండప్రాంతాలు, ఇతర ఆక్రమిత ప్రాంతాల డివిజన్ల నాయకులతోను, తూర్పు, సెంట్రల్ తహసీల్దార్, వారి కార్యాలయ సిబ్బందితోను సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ విజయవాడ కొండ, అక్రమిత ప్రాంతాల్లోని వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల ఆదేశించారని వెల్లడించారు. ఆ మేరకు ఎన్టీఆర్ కలెక్టరు నియమించిన ప్రభుత్వ అధికారుల టీములు ఆదివారం నుండి సర్వే ప్రారంభించనున్నాయని తెలిపారు. ప్రభుత్వ టీముల వారికి స్థానిక కూటమి నాయకులందరూ సహకరించి వారు అడిగిన పత్రాలను ప్రజలనుండి ఇప్పించాలని సూచించారు. తమ తమ ప్రాంతాల్లో పట్టాలు అవసరమైనవారందరినీ జాబితాలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా ఈ సర్వే ప్రక్రియ గుణదల, మొగల్రాజపురం కొండ ప్రాంతాలలోను, గుణదల పటమట ప్రాంతంలోని కొన్ని ఆక్రమిత ప్రాంతాలలోను జరగనుందని చెప్పారు. ప్రభుత్వ అధికారులు సర్వే కొరకు వచ్చినపుడు, వారికి కొన్ని జెరాక్సు కాపీలు సమర్పించవలసి ఉంటుంది. తమ స్థలానికి చెందిన పూర్వ పట్టాలు, స్థలం చేతులు మారిన వివరాల డాక్యుమెంట్లు, ప్రస్తుత ఇంటి పన్ను రసీదు నీటి పన్ను రసీదు, కరెంటు బిల్లు, ఇంటి ఫోటో, కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు, రేషన్ కార్డు జెరాక్సు కాపీలు సమర్పించాలని తెలిపారు. బయట పనులకు వెళ్లేవారు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఈ పత్రాలు ఇచ్చి వెళ్లాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు వచ్చినపుడు వారికి సహకరించి పై పత్రాలు సిద్ధంగా ఉంచితే సర్వే పని త్వరితగతిన పూర్తవుతుంది. తద్వారా ఇళ్ల పట్టాల మంజూరు ప్రక్రియ వేగవంతమవుతుందని చెప్పారు. తూర్పు తహసీల్దార్ రోహిణీ దేవి మాట్లాడుతూ సర్వేకి స్థల యజమానులు సహకరించాలని, అధికారులు అడిగన పత్రల జెరాక్సులు ఇవ్వాలని కోరారు. స్థానిక నాయకులు కూడా సహకరించి ప్రజలకు ముందస్తుగా తెలియజేస్తే సర్వే త్వరితగతిన పూర్తవుతుందని చెప్పారు. ఈకార్యక్రమములో ముమ్మనేని ప్రసాద్, గద్దె రమేష్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, తాడి బాబూరావు, దాసరి గాబ్రియేల్, సొగసాని కృష్ణ ప్రసాద్, రత్నశ్రీ, పడాల గంగాధర్, నందిపాటి దేవానంద్, పడమటి సతీష్ చంద్ర, పెనుగొండ శ్రీనివాస్, రేపాకుల శ్రీనివాస్, నాదెండ్ల రాజేష్, కోనేరు రాజేష్, శింగంశెట్టి రమేష్, పెద్ద అన్నారావు, విఆర్ఓలు పాల్గొన్నారు.**

## పేదల పింఛన్లపై గోబెల్స్ ప్రచారాలు ఆపండి: ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, మే 2 (నేటి శుభోదయ):- విజయవాడలో వైసీపీ నేతలు నిర్వహించిన ర్యాలీ పూర్తిగా నాటకరంగానికి చెందిన రాజకీయ ప్రదర్శన మాత్రమేనని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తీవ్రంగా మండిపడ్డారు. పేదల పింఛన్ల పేరుతో మొసలి కన్నీళు కారుస్తున్న వైసీపీ నేతలు దేవినేని అవినాష్, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు ముందుగా తమ పాలనలో చేసిన అన్యాయాలకు సమాధానం చెప్పాలని సూటిగా సవాల్ విసిరారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ పాలనలో వేలాది మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు కత్తిరించి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టింది వైసీపీ కాదా? అని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రశ్నించారు. పేదల సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చి, ఆ పేదలనే రోడ్డున పడేసింది వైసీపీ కాదా? అని తీవ్ర విమర్శలు గుప్పించారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక కుటుంబంలో ఎంతమంది అర్హులుంటే అంతమందికి పింఛన్లు అందజేసి నిజమైన సంక్షేమానికి నాంది పలికామని తెలిపారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక "ఒక రేషన్ కార్డు -- ఒక పింఛన్" అనే దారుణ విధానంతో వేలాది కుటుంబాల నోట్లోని అన్నం లాక్కుందన్నారు. పింఛన్‌ను రూ.2000 నుంచి రూ.3000 చేశామని గొప్పలు చెప్పుకుంటూ, ప్రతి ఏడాది కేవలం రూ.250 పెంచి, ఆ భారం తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా వేలాది పింఛన్లు రద్దు చేసినది వైసీపీ కాదా? అని నిలదీశారు. వైసీపీ ప్రభుత్వంలో 250 రూపాయలు పెంచిన ప్రతి ఏడాదీ కూడా ఆ భారం కోసం వేలాదిమంది పెన్షన్లు తీసివేశారు అని గుర్తుచేశారు. "టీడీపీ ప్రభుత్వం పింఛన్లు తీసేసిందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలకు రుజువు చేసే సత్తా ఉందా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో ఒక్క అర్హుడి పింఛన్ తీసేశామని నిరూపిస్తే, నా సొంత డబ్బులతో అయినా ఆ పింఛన్ ఇస్తాం" అని బహిరంగ సవాల్ విసిరారు. వైసీపీ ప్రభుత్వంలో పింఛన్ అడిగినందుకు రాణిగారి తోటలో ముస్లిం కుటుంబంపై దాడి చేసి, వేధింపులకు గురి చేసి, చివరకు ఒకరి ప్రాణం పోయేలా చేసినది ఎవరో ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పేదలకు న్యాయం జరుగుతోందని, పింఛన్‌ను రూ.4000కు పెంచి, దివ్యాంగులకు రూ.6000, డయాలసిస్ మరియు కిడ్నీ రోగులకు రూ.15000 వరకు సహాయం అందిస్తున్నామని తెలిపారు. పేదల పట్ల నిజమైన నిబద్ధత ఎవరిదో... రాజకీయ ప్రయోజనాల కోసం డ్రామాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారు. వైసీపీ నాటకాలను ఇక ప్రజలు విశ్వసించరని, వారు గోబెల్స్ ప్రచారాలు మానుకుంటే మంచిదని అని గద్దె ఘాటుగా హెచ్చరించారు.

## మండుటెండల తీవ్రత దృష్ట్యా ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుంది: ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, మే 2 (నేటి శుభోదయ):- 59వ డివిజన్ అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ కింద రైతు బజార్ వద్ద వేసవికాలం ప్రయాణీకులు, బాటసారుల కోసం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శనివారం ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఎండాకాలం తీవ్రంగా కొనసాగుతోంది. ముఖ్యంగా విజయవాడ నగరంలో మండుటెండలు, వడగాలులు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది అని, ప్రభుత్వం ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఓఆర్ఎస్, సలైన్‌లను అందుబాటులో ఉంచడంతో పాటు, ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఎండ తీవ్రతపై ప్రజలకు మొబైల్ మెసేజ్‌ల ద్వారా నిరంతరం అలర్ట్‌లు, ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేస్తూ, అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు సూచిస్తున్నాం అని. అలాగే నగరంలోని ప్రతి ప్రధాన కేంద్రంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రజలకు చల్లటి మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తు, ముఖ్యంగా కార్మికులు, ఆటో డ్రైవర్లు వంటి వారు ఎండలో పనిచేసే వారికి ఈ సేవలు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన సూచనల్లో భాగంగా, ఉదయం 11 గంటలలోపు అవసరమైన పనులు పూర్తిచేసుకోవాలని, మధ్యాహ్నం వేడి ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఉమా అన్నారు. సింగ్ నగర్ పరిధిలోని రైతు బజార్ వద్ద ప్రత్యేకంగా చలివేంద్రం ఏర్పాటు చేసి, కూరగాయలు కొనుగోలు చేయడానికి వచ్చే ప్రజలకు చల్లటి నీరు, మజ్జిగ అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజన బంగారునాయుడు, ప్రధాన కార్యదర్శి బుదాల సురేష్, ఇంచార్జ్ ఎస్.కె. జాన్ వలి, పార్లమెంట్ కార్యదర్శి షేక్ గౌసియా, క్లస్టర్ ఇంచార్జ్ వింజమూరి సతీష్, షేక్ ఫర్వీన్, మహేష్, షేక్ గౌసియా, హారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడికి వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యం



విజయవాడ, మే 2 (నేటి శుభోదయ):- సెంట్రల్ లోని 23వ, 58వ డివిజన్లకు చెందిన పలువురు లబ్ధిదారులకు మొత్తం 2.50 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం=ఆర్ఎఫ్) చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు వైద్య ఖర్చుల భారంతో ఇబ్బంది పడకూడదనే సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం=ఆర్ఎఫ్), ఎల్వోసీ (ఎల్ఓసీ)ల ద్వారా అర్హులైన ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబానికి సకాలంలో సహాయం అందజేస్తున్నామని, సెంట్రల్ నియోజకవర్గం గతంలో 2015 నుండి 2019 వరకు రాష్ట్రంలోనే అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ది చేకూర్చిన నియోజకవర్గంగా నిలిచిందని గుర్తుచేశారు, అనంతరం 2019 నుండి 2024 వరకు వైద్య సేవలు పేదలకు అందని ద్రాక్షలా మారాయని విమర్శించారు. అయితే, తిరిగి 2024లో చీణా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం=ఆర్ఎఫ్), ఎల్ఓసీల రూపంలో విడుదల చేసి, అనేకమంది నిరుపేదల ప్రాణాలను కాపాడుతున్నామని, ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి ఆలోచన మేరకు, పేద,మధ్య తరగతి ప్రజలు వైద్య ఖర్చుల కోసం అప్పుల బారిన పడకుండా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అదేవిధంగా, అవసరమైన వారికి ఎలాంటి ఆలస్యం లేకుండా వైద్య సహాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆరోగ్యానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని ఉమా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నెలిబండ్ల బాలస్వామి, పిరియ జగదాంబ, పిరియ సోమేశ్వరరావు, కూర్మాపు దుర్గారావు, మల్లంపాటి రవికుమార్, సర్వేపల్లి అమర్నాథ్ గౌడ్, శ్రీపాద యాదగిరి, చిట్టి తల్లి, పాల రజిని తదితరులు పాల్గొన్నారు.

## పెడన నియోజకవర్గంలో 32 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

-పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సమక్షంలో వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు-ఎన్డీఏ కూటమి అభివృద్ధి చూసి అధికార పార్టీ వైపు అడుగులు



పెడన, మే 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం పెద్ద తుమ్మిడి గ్రామంలో 8 కుటుంబాలు, మూలపారు గ్రామంలో 12 కుటుంబాలు, పెడన మండలం కొంగంచర్ల పంచాయతీ 7 కుటుంబాలు, కృత్తివెన్ను మండలంలో కొమలంపూడి గ్రామంలో 5 కుటుంబాలు మొత్తం 32 వైసిపి కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరుగుతున్న అభివృద్ధిని చూసి టిడిపి వైపు ఆకర్షితులైనట్లు పార్టీలో చేరిన నేతలు చెబుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రం అభివృద్ధి జరగలేదని కూటమీ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేగంగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. పెడన నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హాసిన్ బిగ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చే వినతులను పరిష్కరించి జవాబుదారితనంగా ఉండాలి

-పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



పెడన,మే 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పెడన నియోజకవర్గ పరిధిలోని తోటమూల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో వేసవికాలంలో తాగు నీటి సమస్య, విద్యుత్ సరఫరా గురించి, రోడ్లు సమస్యలు తదితర అంశాలపై ప్రజలు నుండి వినతులును స్వీకరించారు ప్రజలు ఇస్తున్న వినతులపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేలా జవాబుదారీతనం ఉండటం ముఖ్యమని ఈ సందర్భంగా సూచించడం జరిగింది. ముఖ్యంగా ప్రజలు ఇచ్చిన అర్జీలపై తీసుకున్న చర్యలు గురించి సమాచారం చేరవేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా తాగు నీటి సమస్యలపై తక్షణమే స్పందించాలని తెలిపారు.

## యాడికిలో రీ సర్వే గ్రామసభ -అవగాహన ర్యాలీ




యాడికి మే 02 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయంలో యాడికి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలు, యాడికి గ్రామానికి సంబంధించిన పంట పొలాలు, నివాస స్థలాలు రీ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దాదాపు నూట ఇరవై సంవత్సరాల తర్వాత రైతుల పంట పొలాలు రీ సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. పొలాల సరిహద్దుల కొలతల ఏర్పాటులో అధికారులకు సహకరించాలని రైతులను కోరారు. అన్నదమ్ములు దాయాదులు, చిన్నచిన్న పొలం గట్టు సమస్యలు, సామరస్యంగా పరిష్కరించుకొని అధికారులకు సహకరిస్తే రీసర్వే పనులు త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు. ఎటువంటి క్లిష్ట సమస్యను అయినా రాజీమార్గాన వస్తే న్యాయం వైపే అధికారులు ఉంటారని తెలిపారు. సర్వే నిర్వహించు పొలాల యజమానులకు ముందస్తుగా నోటీసులు అందించి సర్వేకు వస్తారని తహసిల్దార్ తెలిపారు. సర్వే నిర్వహించు రోజు సంబంధింత భూమి యజమానులు తప్పనిసరిగా దగ్గర ఉండి భూమి కొలతలు నిర్వహించుకోవాలని తెలిపారు టిడిపి మాజీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం భూ సురక్ష పేరుతో రీ సర్వే నిర్వహించి పొలాల నంబర్ రాళ్లపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటో వేయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములు లాక్కొనే ప్రయత్నం గత ప్రభుత్వం చేసిందని, ఈ చర్యల వల్లే వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షంలో కూర్చున వలసి వచ్చిందని తెలిపారు. రైతులందరికీ రెవిన్యూ అధికారులు సమన్యాయం చేసి భూ తగాదాలను రీ సర్వే ద్వారా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి రీ సర్వే అధికారులు సర్వేయర్ శేష సాయి, డిటీ విజయ్ కుమార్, ఆర్ ఐ కిష్టప్ప, టిడిపి నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, దడియాల ఆదినారాయణ, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెడన నియోజకవర్గంలో 32 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

-పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సమక్షంలో వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు -ఎన్డీఏ కూటమి అభివృద్ధి చూసి అధికార పార్టీ వైపు అడుగులు



పెడన, మే 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం పెద్ద తుమ్మిడి గ్రామంలో 8 కుటుంబాలు, మూలపారు గ్రామంలో 12 కుటుంబాలు, పెడన మండలం కొంగంచర్ల పంచాయతీ 7 కుటుంబాలు, కృత్తివెన్ను మండలంలో కొమలంపూడి గ్రామంలో 5 కుటుంబాలు మొత్తం 32 వైసిపి కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరుగుతున్న అభివృద్ధిని చూసి టిడిపి వైపు ఆకర్షితులైనట్లు పార్టీలో చేరిన నేతలు చెబుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రం అభివృద్ధి జరగలేదని కూటమీ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేగంగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. పెడన నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హాసిన్ బిగ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చే వినతులను పరిష్కరించి జవాబుదారితనంగా ఉండాలి

పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



పెడన,మే 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పెడన నియోజకవర్గ పరిధిలోని తోటమూల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో వేసవికాలంలో తాగు నీటి సమస్య, విద్యుత్ సరఫరా గురించి, రోడ్లు సమస్యలు తదితర అంశాలపై ప్రజలు నుండి వినతులును స్వీకరించారు ప్రజలు ఇస్తున్న వినతులపై అధికారులు నిర్లక్ష్యం





చేయకుండా, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేలా జవాబుదారీతనం ఉండటం ముఖ్యమని ఈ సందర్భంగా సూచించడం జరిగింది. ముఖ్యంగా ప్రజలు ఇచ్చిన అర్జీలపై తీసుకున్న చర్యలు గురించి సమాచారం చేరవేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా తాగు నీటి సమస్యలపై తక్షణమే స్పందించాలని తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు..!!

- ముఖ్యమంత్రి చంద్రబాబును సాదరంగా ఆహ్వానించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దంపతులు..!



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం రాత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసానికి చేరుకున్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్ శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో పరామర్శించేందుకు హైదరాబాద్ లోని పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లారు. చంద్రబాబు నాయుడుకి పవన్ కళ్యాణ్, ఆయన సతీమణి శ్రీమతి అనా కొణిదెల సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆరోగ్య యోగక్షేమాలను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. కొంతసేపు వారితో ఆత్మీయంగా గడిపారు. త్వరలోనే పవన్ కళ్యాణ్ తన దైనందిన జీవితాల్లోనూ, రాష్ట్ర అధికారిక కార్యకలాపాలలోనూ సంపూర్ణ ఆరోగ్యలతో చురుగ్గా పాల్గొనాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మనసారా ఆకాంక్షించారు. ఆ పార్టీ వర్గాలు ఈ విషయాన్ని ఒక ప్రకటనలో ఇక్కడ తెలియజేశారు.

## ఫోటో సెషన్ లో పాల్గొన్న పాలెపు విజయ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ఫోటో సెషన్ లో 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పాల్గొన్నారు. ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆధ్వర్యంలో ఫోటో సెషన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పాల్గొన్ని పాలెపు విజయ వెంకటరమణ మాట్లాడుతూ తమ హయాంలో ఖమ్మం నగరం ఎంతో అభివృద్ధి చెందింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం, వెరిఫికేషన్ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి: మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు

విజయవాడ, మే 2 (నేటి శుభోదయ):- పార్టీ సంస్థాగత బలోపేతం, డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కీలక సమావేశం నిర్వహించారు. బ్రాహ్మణ వీధిలోని పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, నియోజకవర్గ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నూతన కమిటీల నియామకం, డిజిటలైజేషన్, వెరిఫికేషన్ ప్రక్రియపై, బూత్ లెవల్ ఏజంట్ల నియామకం పై సుదీర్ఘంగా చర్చించారు. వెరిఫికేషన్ ప్రక్రియపై వెలంపల్లి మాట్లాడుతూ పార్టీ అనుబంధ విభాగాల్లో నియమితులైన ప్రతి ఒక్కరి వివరాలను ఇప్పటికే డిజిటలైజేషన్ చేయడం జరిగిందని తెలిపారు. డిజిటలైజేషన్ పూర్తయిన తర్వాత, పార్టీ అధికారిక లింక్ ద్వారా రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ



తో లాగిన్ అయ్యి, కమిటీ సభ్యుల పేరు, ఫోటో, ఇతర వివరాలను సరిచూసి వెరిఫికేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పార్టీ యంత్రాంగాన్ని బలోపేతం చేసేందుకు ఈ ప్రక్రియ అత్యంత కీలకమని, ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పార్టీ గెలుపులో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) వెన్నెముక వంటివారని వెలంపల్లి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని బూత్‌లలో ఏజెంట్ల నియామకాన్ని తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలో జరగనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ ప్రక్రియలో ఏజెంట్లు క్రియాశీలకంగా వ్యవహరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంలో బాధ్యత తీసుకోవాలని కోరారు. క్రమశిక్షణతో పనిచేసి, పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి విజయానికి కృషి చేయాలని వెలంపల్లి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సంవత్సరం గడచినా మనం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉన్నాము : ఒమర్ అబ్దుల్లా



శ్రీనగర్ : సరిగ్గా ఈరోజునే ఏడాది క్రితం జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ దాడి జరిగింది. ఈ దాడిలో 26 మంది మృతి చెందారు. బుధవారం ఈ దాడిలో మృతులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నివాళి అర్పించారు. కాగా, 'ఒక సంవత్సరం గడచినా, మనం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగానే ఉన్నాము. జమ్మూ కాశ్మీర్‌ను బాధల నుండి, అమాయకుల మరణాల నుండి విముక్తి చేయాలనే మా సంకల్పంలో మేము దృఢంగా ఉన్నాము. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇలాంటివి జరగకుండా చూసేందకు మాకు సాధ్యమైనంతా చేస్తున్నాము. ఈ దాడిలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటాము అని- సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. కాగా, పెహల్గామ్ దాడిలో మృతి చెందిన వారికి లెఫ్ట్‌నెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నివాళి అర్పించారు. '2025వ సంవత్సరం ఇదే రోజున పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక ఆత్మలకు నేను వినయపూర్వకంగా నివాళులు అర్పిస్తున్నాను. వారి జ్ఞాపకాలు మన హృదయాలలో చెరగని ముద్ర వేస్తాయి. నా ఆలోచనలు, ప్రార్థనలు వారి కుటుంబాలతో ఉన్నాయి- అని గవర్నర్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## ప్రపంచంలోని 20 అత్యంత వేడి ప్రదేశాలలో 19 భారత్ లోనే నమోదు



న్యూఢిల్లీ : ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఏప్రిల్ 21వ తేదీన అత్యంత వేడి ఉష్ణోగతలు నమోదైన ప్రపంచంలో 20 వేడి నగరాల్లో 19 మన దేశంలోనే ఉన్నాయని ప్రపంచ ఎయిర్ క్వాలిటీ రిపోర్టు తాజాగా వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 22 నుంచి 24 వరకు దేశంలో కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగతలు 43 డ్రిగీలు వరకు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ బుధవారం హెచ్చరించింది. ఇక ప్రపంచ ఎయిర్ క్వాలిటీ రిపోర్టు తెలిపిన 19 అత్యంత వేడి నగరాల్లో బీహార్ 7, ఒడిశా రెండు, పశ్చిమ బెంగాల్ 8, ఉత్తరప్రదేశ్ లో 2 ఉన్నాయి. బీహార్ లోని భాగల్పూర్, ఒడిశాలోని తాల్చేర్, పశ్చిమ బెంగాల్లోని అసన్సోలు టాప్ జాబితాలో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో మంగళవారం (ఏప్రిల్ 21) 44 డ్రిగీలు సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక బెగుసరాయ్, మోతిహారి, ముంగేర్, భోజ్‌పూర్, సివాన్‌లతో పాటు తూర్పు ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు నమోదయ్యాయని ప్రపంచ ఎయిర్ క్వాలిటీ రిపోర్టు తెలిపింది. భారత్ కాకుండా అత్యంత వేడి నగరం నేపాల్‌లోని లుంబిని నమోదైందని ఇండియా టుడే నివేదించింది.

## జాతి హింసతో నిరాశ్రయులైన 58,800మంది ప్రజలు

### ఆర్ టి ఐ ప్రశ్నకు సమాధానమిచ్చిన మణిపూర్ ప్రభుత్వం



ఇంఫాల్ : 2023లో మణిపూర్ లో జాతి హింసతో 58,800మంది నిరాశ్రయులయ్యారని మణిపూర్ ప్రభుత్వం తెలిపింది. 2023 మే 3 నుండి ఈ ఏడాది మార్చి 30 వరకు మొత్తం 58,821మంది నిరాశ్రయులైనట్లు రాష్ట్ర హోంశాఖ సెక్రటేరియట్ ఏప్రిల్ 30న ఆర్ టి ఐ ప్రశ్నకు సమాధానమిచ్చింది. ఈ హింసాకాండలో మరణించిన , గాయడిన వారి సంఖ్య విషయానికి వస్తే.. మృతుల సమీప బంధువులకు (ఎన్ఒకె) ఇచ్చిన పరిహారం ప్రకారం 217మంది ఈ హింసాకాండలో మరణించారని తెలిపింది. 2026 మార్చి 10 నాటికి సహాయక శిబిరాల సంఖ్య 174గా ఉందని, మణిపూర్ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ లిమిటెడ్ 3,000 ప్రీ ఫ్యాబ్రికేటెడ్ గృహాలను నిర్మించినట్లు తెలిపింది. 2023 మే 3 నుండి 7,894 శాశ్వత గృహాలు ధ్వంసంకాగా, 2,646 గృహాలు పాక్షికంగా ధ్వంసమయ్యాయని వెల్లడించింది. మణిపూర్ కాంగ్రెస్ నేత హరేశ్వర్ గోస్వామి ఆర్ టి ఐ లో ఈ పిటిషన్ దాఖలు చేశారు. అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తుల (ఐడిపి) సమాచారం కోసం ఏడు నెలలుగా తీవ్రంగా ప్రయత్నించానని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై తీర్పు.. హరీష్ రావు కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: కాళేశ్వరం కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. కాళేశ్వరం విషయంలో జస్టిస్ ఘోష్ కమిషన్ రిపోర్టును హైకోర్టు నిలిపివేసింది. రిపోర్టు ఆధారంగా చర్చలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో కోర్టు తీర్పుపై మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ కక్ష సాధింపులు ఆపాలి అంటూ మండిపడ్డారు. సత్యమేవ జయతే అంటూ ట్వీట్ చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు ట్విట్టర్ వేదికగా..'ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ధర్మం జయించింది. కాంగ్రెస్ కుట్రలు బయటపడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలు పక్కనపెట్టి డ్రామాలాడారు. హైకోర్టు తీర్పుతో రేవంత్ నిజ స్వరూపం బయటపడింది. ఇప్పటికైనా కాంగ్రెస్ కక్ష సాధింపులు ఆపాలి. పిల్లర్ల మరమ్మత్తులు చేసి రైతుల ప్రయోజనాలు కాపాడాలి. ముమ్మాటికీ కాళేశ్వరం.. తెలంగాణకు ప్రాణేశ్వరమే' అంటూ కామెంట్స్ చేశారు.

# అమ్మో.. అమెరికా సైన్యం లేకుంటే మా పరిస్థితి ఏమయ్యేదో?




రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సూపర్ పవర్‌గా ఎదిగిన అమెరికా.. పెద్దన్న పాత్రలో పలు దేశాల్లో తన సైన్యాన్ని మోహరిస్తోంది. పశ్చిమాసియా, యూరప్, ఆసియా ప్రాంతాల్లో ఈ మోహరింపులు ఎక్కువగా ఉన్నాయి. రాజకీయ సంక్షోభాలు, అంతర్యుద్ధాలు, యుద్ధాలు, వాణిజ్య మార్గాల రక్షణ, ఉగ్రవాదం.. ఇలా రకరకాల కారణాలతో అగ్రరాజ్యంతో మిత్రదేశాలతో ఈ తరహా డీల్ కుదుర్చుకోవాల్సి వస్తోంది. మరి ఏ దేశంలో ఆ ఫిగర్ ఎక్కువగా ఉందో తెలుసా?.. తెలిస్తే మీకు కచ్చితంగా షాకవుతారు. అమెరికా సైన్యం ఎక్కువగా మధ్యప్రాచ్యంలో లేదంటే యూరప్‌లో ఉంటుందని చాలామంది అనుకుంటారు. తాలిబన్ల దాడుల టైంలో(2001--2021) అమెరికా సైన్యం ఆఫ్ఘనిస్తాన్‌లో అత్యధికంగా సైనికులను మోహరించింది. 2011 నాటికల్లా ఆ సంఖ్య లక్షకు చేరింది. ఆ తర్వాత క్రమంగా తగ్గుతూ 2021లో చివరి దశలో కేవలం 2,500 సైనికులు మాత్రమే మిగిలి.. అటుపై ఆగస్టు 2021లో పూర్తిగా వెనక్కి వెళ్లిపోయారు. అయితే ప్రస్తుత గణాంకాల ప్రకారం.. అమెరికా సైన్యం 1,71,500 మంది సైనికులను విదేశాల్లో మోహరించింది. అందులో ప్రపంచంలో అ?త్యధికంగా మోహరించింది మాత్రం జపాన్‌లోనే!!. ఎందుకిలా?.. జపాన్‌కంటూ సొంత సైన్యం లేదా?.. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో అణుబాంబులేసిన దేశపు సైన్యాన్నే ఎందుకు ప్రోత్సహించాల్సి వచ్చింది?..

### అణుబాంబుల తర్వాత..

రెండో ప్రపంచ యుద్ధంలో.. జపాన్ అంత త్వరగా ఓటమిని అంగీకరించలేదు. యుద్ధాన్ని త్వరగా ముగించడానికి, జపాన్‌ను లొంగదీసుకోవడానికి అమెరికా తీవ్ర నిర్ణయం తీసుకుంది. హిరోషిమా, నాగసాకిలపై మూడు రోజుల వ్యవధిలో అణుబాంబులు ప్రయోగించింది. లక్షల సంఖ్యలో మరణాలు.. లెక్కలేనంత మందిపై రేడియేషన్ ప్రభావం. ఆ ఓటమి తర్వాత కొన్నాళ్లపాటు అమెరికా ఆధీనంలో ఉండిపోయింది జపాన్. ఆ తర్వాత తన వీక్‌నెస్‌ను పసిగట్టింది. తన రాజకీయ, రక్షణ వ్యవస్థను జపాన్ సమూలంగా మార్చుకుంది. 1947లో అమెరికా పర్యవేక్షణలో జపాన్ కొత్త రాజ్యాంగాన్ని స్వీకరించింది. ఇందులో "యుద్ధం చేయకూడదు, సైన్యం పెట్టకూడదు" అనే క్లాజ్ ఏర్పాటు చేసుకుంది. సైన్యం కోసం కాకుండా.. ఆర్థిక అభివృద్ధి ఇందుకోసం సాంకేతికత, పరిశ్రమల రంగాలపై దృష్టిసారించాలని నిర్ణయించుకుంది. ఆపై 1951, 1960లో జపాన్ తన రక్షణ బాధ్యతను అమెరికాకు అప్పగిస్తూ US-Japan Security Treaty చేసుకుంది. అప్పుడు ఏర్పడ్డ అమెరికా సైన్యం స్థావరాలు.. ఏమాత్రం తగ్గకుండా మరింత వ్యూహాత్మకంగా పెరిగాయి.

### ఆ అవసరం ఎందుకు వచ్చిందంటే..

2026 నాటికి జపాన్‌లో సుమారు 61 వేల మంది అమెరికా సైనికులు ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో జర్మనీ (35,989), దక్షిణ కొరియా (23,766) ఉన్నాయి. చైనా, ఉత్తర కొరియా నుంచి ముప్పు పొంచి ఉండడంతో అమెరికా సైన్య సహాయం తీసుకుంటోంది. ఆ రెండు దేశాల ప్రభావాన్ని ఎదుర్కోవడానికి.. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో తన ప్రభావాన్ని నిలుపుకోవడం కోసం జపాన్ రక్షణ బాధ్యతకు అమెరికా ముందుకొచ్చింది. పసిఫిక్ సముద్రంలో వాణిజ్య మార్గాలను రక్షించడానికి జపాన్‌లోని స్థావరాలు ఒకినావా, యోకోసుకా, మిసావా ముఖ్యమైనవిగా ఉన్నాయి.

### అక్కడే ఎక్కువ..

అమెరికా సైన్యం జపాన్‌లో అత్యధికంగా మోహరించబడింది. మొత్తం మీద జపాన్‌లో 120కి పైగా అమెరికా సైనిక స్థావరాలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా చెప్పుకోవాల్సింది Okinawa దీవి గురించి. చైనా, తైవాన్, ఉత్తర కొరియా దగ్గరగా ఉండటం వల్ల అమెరికా వ్యూహాత్మకంగా ఈ ప్రాంతాన్ని ఎంచుకుంది. ఇక్కడే అతిపెద్ద ఎయిర్ బేస్ ఉంది. సుమారు 23,000 పైగా అమెరికా సైనికులు, కుటుంబ సభ్యులు, సిబ్బంది ఉన్నారు.

### అభ్యంతరాలు కూడా..

అయితే.. అమెరికా సైన్యం మోహరింపుపై జపాన్‌లో అభ్యంతరాలూ ఉన్నాయి. స్థావరాల కోసం అధిక భూభాగాన్ని వినియోగించుకోవడం.. తరచూ ప్రమాదాలు.. స్థానికులపై అమెరికా సైనికులు దాడులకు తెగబడడం.. శబ్ద కాలుష్యంపై ఒకినావా లో ఇప్పటికీ నిరసనలు జరుగుతుంటాయి. 2025లో రెజల్యూట్ జపాన్ పేరుతో ఇరు దేశాలు ఎయిర్‌షో నిర్వహించాయి. అయితే "మా దీవులను యుద్ధభూమిగా మార్చొద్దు" అంటూ స్థానికులు రోడ్లను బ్లాక్ చేశారు. అమెరికా బేస్‌ల కారణంగానే పెట్టుబడులకు ఎవరూ ముందుకు రావడం లేదని.. తద్వారా నిరుద్యోగం పెరిగిపోతోందనే విమర్శ ఒకటి ఉంది. అయితే జపాన్ తన రక్షణను స్వయంగా చూసుకోలేని స్థితి. మిత్రదేశం అమెరికాకు ఆ బాధ్యత అప్పగించింది. అందుకే మెజారిటీ ప్రజలు, రాజకీయ వర్గాలు ఈ అంశాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదనే అభిప్రాయం ఒకటుంది.

### సైన్యం ఉంది, కానీ..

జపాన్‌కి త్రివిధ దళాలతో కూడిన సొంత సైన్యం ఉంది. దాన్ని జపాన్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ అంటారు. ఇది 1954లో స్థాపించబడింది. దీని వద్ద ఆధునిక ఆయుధాలు, నౌకలు, యుద్ధవిమానాలు ఉన్నాయి. ప్రస్తుతం అందులో సుమారు 2.5 లక్షల మంది యాక్టివ్ సైనికులు ఉన్నారు. కానీ వీటి ప్రధాన లక్ష్యం రక్షణ మాత్రమే.. దాడి కాదు. జపాన్ రాజ్యాంగంలోని 9వ ఆర్టికల్ ప్రకారం.. జపాన్ "యుద్ధం చేయదు, దాడి సైన్యం పెట్టదు.". మరి జేఎస్‌డీఎఫ్ ఏం చేస్తుంది? ప్రధానంగా.. రక్షణ, శాంతి పరిరక్షణ, విపత్తు సహాయం, అంతర్జాతీయ శాంతి మిషన్‌లలో మాత్రమే పాల్గొంటుంది. జపాన్ యుద్ధం కోరుకోదు.. కానీ తన రక్షణ కోసం ఆధునిక సైనిక శక్తిని కలిగి ఉంది. అందువల్ల JSDF "సైన్యం" కంటే "రక్షణ దళం" అనే పేరుతోనే ఎక్కువగా వినిపిస్తుంటుంది.

# చల్లారని పశ్చిమాసియా!



పశ్చిమాసియా మళ్లీ మొదటికొచ్చింది. అమెరికా--ఇరాన్‌ల మధ్య కుదిరిన రెండు వారాల అరకొర కాల్పుల విరమణకు ఆదినుంచీ అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. అది కాస్తా మంగళవారం అర్ధరాత్రి ముగియబోతుండగా, ఇరుపక్షాల మధ్యా పాకిస్తాన్‌లో జరగాల్సిన రెండో విడత చర్చలకు అమెరికా దుందుడుకు చర్యవల్ల గండిపడింది. అరేబియా సముద్రం వైపునుంచి హార్మూజ్ జలసంధిలో ప్రవేశించబోతున్న ఇరాన్ రవాణా నౌకపై సోమవారం వేకువజామున దాడిచేసి, ధ్వంసం చేసి చర్చల విషయంలో తనకు చిత్తశుద్ధి లేదని ఆ దేశం మరోసారి నిరూపించుకుంది. కనుక రెండో విడత చర్చలకు పోదల్చుకోలేదని ఇరాన్ ప్రకటించటంలో వింతేమీ లేదు. శత్రుత్వంతో రగిలిపోయే వైరిపక్షాలమధ్య ఏకాభిప్రాయ సాధన అంత సులభం కాదు. ఇరుపక్షాలూ నిజాయితీగా వ్యవహరిస్తే ఏదోమేరకు అపోహలు తొలగే అవకాశం ఉంటుంది. కానీ ఒప్పందం కుదిరిన మరుక్షణంనుంచీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పొంతనలేని ప్రకటనలు చేస్తూ ఇరాన్‌ను రెచ్చగొట్టారు. మరోపక్క ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాయకత్వంలో రెండో విడత చర్చల కోసం పాకిస్తాన్‌కు ప్రతినిధి బృందాన్ని పంపారు. విట్‌కాఫ్, తన అల్లుడు జేడీ కుష్నెర్‌లాంటి రియలెస్టేట్ ఏజెంట్లున్న ఈ ప్రతినిధి బృందానికి కాల్పుల విరమణ గురించి ఏం అవగాహన ఉంటుంది? అసలు హార్మూజ్ జలసంధిని ఇకపై తామే పర్యవేక్షిస్తామనీ, రాకపోకలకు ఎవరినీ అనుమతించబోమనీ గతవారం ట్రంప్ ప్రకటించినప్పుడే ఆ ఒప్పందం కాస్తా అర్థరహితంగా మారింది. ఇరాన్‌ను చుట్టుముట్టి దిగ్బంధిస్తే, దాని ఆర్థిక మూలాలను దెబ్బతీస్తే పాదాక్రాంత మవుతుందని ఇప్పటికీ ట్రంప్ కలలుగంటున్నారు. నష్టపోకతప్పని స్థితి ఏర్పడితే అది తనతో ఆగకుండా ప్రపంచం మొత్తానికి అంటుకునేలా ఇరాన్ ప్రత్యామ్నాయాన్ని సిద్ధపరిచే ఉంచింది. తాజా పరిణామాలతో సోమవారం ముడి చమురు ధర ఒక్కసారిగా 7 శాతం పెరిగి బ్యారెల్ చమురు 89 డాలర్లకు చేరుకోవటం జరగబోయేదేమిటో సూచిస్తోంది. గత నెల్లాళ్ల చమురు ధరలు గమనిస్తే ఇప్పటికీ ఆ ధరలు దాదాపు 10.4 శాతంమేర తక్కువగానే ఉన్నాయి. కానీ నిరుటితో పోల్చిచూస్తే 41.01 శాతం అధికం! అసలు గతవారం ట్రంప్ ప్రకటన తర్వాత ఇరాన్ సంయమనం పాటించకపోతే ఈపాటికే ఆ ప్రాంతం ఘర్షణలతో అట్టుడికేది. ఎక్కడో వేలమైళ్ల దూరంనుంచి వచ్చి, నావికా దళాలను మోహరించి దిగ్బంధిస్తామని హెచ్చరిస్తే ఏ దేశమైనా సహించగలదా? సమర్థవంతంగా వ్యవహరించగలిగితేనే మధ్యవర్తి పాత్ర పోషించాలని పాకిస్తాన్‌కు ఈ పరిణామాల తర్వాతైనా అర్థమైవుండాలి. మధ్యవర్తిత్వమంటే పోస్టుమాన్ పని కాదు. భిన్న వాదనల్ని వినిపిస్తున్న ఇరుపక్షాలూ వాస్తవ పరిస్థితులేమిటో గ్రహించేలా చేసి, తన తర్కంతో ఒప్పందానికి ఒప్పించే నేర్పుండాలి. వెనకుండి ప్రోత్సహించిన చైనా ఏం చెప్పిందోగానీ... తనకు హఠాత్తుగా దక్కిన ఈ నడమంత్రపు కీర్తితో పాకిస్తాన్ అన్నీ మరిచినట్టు కనిపిస్తోంది. తమ వద్ద యురేనియం ఉండాలో లేదో నిర్ణయించటానికి అమెరికా ఎవరన్న ఇరాన్ తాజా ప్రశ్నకు ట్రంప్ ఏం జవాబివ్వగలరు? అమెరికా దగ్గర దండిగా అణ్వాయుధా లున్నాయి. దశాబ్దాల క్రితమే తన మిత్రదేశం ఇజ్రాయెల్‌కు సైతం వాటిని చేరేసింది. అది అమెరికా అవలక్షణాలను పుణికిపుచ్చుకుని పశ్చిమాసియా దేశాలను బెదిరిస్తూ, అకారణంగా దాడులకు పాల్పడుతూ ఈ ప్రాంత శాంతికి విఘాతం కలిగిస్తోంది. ఇలాంటి స్థితిలో తన ఆత్మరక్షణకు ఇరాన్ సైతం అదే బాట పడితే ఆశ్చర్యమేముంది? జరుగుతున్న పరిణామాలు గమనిస్తే, కాల్పుల విరమణ పేరిట మాయచేసి ఇరాన్‌ను లొంగదీసుకోవాలన్నదే ట్రంప్ ఆంతర్యంగా కనబడుతోంది. ఇప్పటికిప్పుడు యుద్ధ విరమణ ప్రకటించినా అమెరికాలో ఇప్పటికే 3.3 శాతానికి చేరిన ద్రవ్యోల్బణం కనీసం మరో ఏడాది వరకూ దిగిరాదు. 38 సభ్యదేశాలున్న ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ(ఓఈసీడీ) పరిధిలో ద్రవ్యోల్బణం 4 శాతం దాటొచ్చన్న అంచనాలున్నాయి. కనుక ఇప్పటికైనా అమెరికా తన వైఖరి మార్చుకోవాలి. ఓటమిని అంగీకరించి గౌరవప్రదంగా తప్పుకోవడం తప్ప ప్రత్యామ్నాయం లేదని గ్రహించాలి.

# దక్షిణ కొరియాకు దగ్గరగా...



ఎన్నికల ప్రచారపర్వం ఊపందుకున్నప్పుడు మన దేశంలో విదేశీ అధినేతల పర్యటనలకు ప్రాముఖ్యత తగ్గిపోతుంది. దానికితోడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియాలో సృష్టించిన అనిశ్చితి సరేసరి. ఇలాంటి వాతావరణంలో ఆదివారం భారత్‌కొచ్చి మూడు రోజులు పర్యటించి వెళ్లిన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్‌కు ఇది అర్థమై ఉంటుంది. ఎందుకంటే ఆ పర్యటనకు మీడియా ఇచ్చిన ప్రాధాన్యత అంతంతమాత్రమే. ఆ మాటెలా ఉన్నా ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన జరిపిన ద్వైపాక్షిక చర్చలు ఫలవంతమయ్యాయి. ఇరు దేశాల మధ్యా ప్రస్తుతం ఉన్న 2,700 కోట్ల డాలర్ల వాణిజ్యాన్ని 2030 నాటికి 5,000 కోట్ల డాలర్లకు చేర్చాలని అధినేతలిద్దరూ సంకల్పించారు. ఇందుకోసం 2010లో కుదిరిన సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం(సెపా)ను మరింత విస్తృతపరచాలని నిర్ణయించారు. భారత్‌లో విదేశీ పెట్టుబడుల్లో దక్షిణ కొరియా అయిదో స్థానంలో ఉంది. మ్యూంగ్ తనతోపాటు 200 మంది వ్యాపార వేత్తలూ, సీఈవోలతో కూడిన భారీ ప్రతినిధి బృందాన్ని వెంట బెట్టుకుని వచ్చారు. కృత్రిమ మేధ(ఏఐ), రక్షణ, షిప్పింగ్, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, క్రీడలు, సాంస్కృతిక రంగం వగైరాల్లో పలు ఒప్పందాలు కుదిరాయి. ఇరు దేశాల మధ్యా సాంస్కృతిక బంధానికి ఎంతో చరిత్ర ఉందంటారు. క్రీస్తుశకం 48లో అయోధ్యకు చెందిన యువతి హియోహాంగ్‌కు అప్పటి కొరియా రాజు సురోతో వివాహమైందని 13వ శతాబ్దంనాటి ఒక బౌద్ధ సన్యాసి రచించిన పుస్తకంలో ఉంది.అందులో ప్రస్తావించిన 'అయుత' ఇప్పటి అయోధ్య అయివుంటుందని అనేకులు భావిస్తారు. కొరియా చరిత్రలో ఆమె యువరాణి సురిరత్నగా నమోదైంది. అయోధ్యలో సరయూ నది ఒడ్డున రాణి హియోహాంగ్ స్మృతిలో ఒక పార్కు నిర్మించారు. 2019లో ఆమె స్మారకార్థం రెండు దేశాలూ కలిసి ఒక స్టాంపు విడుదల చేశాయి. నాలుగో శతాబ్దంలో బౌద్ధం ఆ దేశంలో ప్రవేశించింది. 1973లో తొలిసారి దౌత్య సంబంధాలు ఏర్పడినా... అంతకు చాన్నాళ్లముందే 1950--53 నాటి కొరియా యుద్ధకాలంలో మన దేశంనుంచి వైద్య బృందాలు అక్కడికెళ్లి పనిచేశాయి. ప్రచ్ఛన్న యుద్ధకాలం ముగిశాక తొలిసారి 1993లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఆ దేశంలో పర్యటించారు. ప్రత్యేకించి ఎలాంటి కారణాలూ లేకపోయినా 2018లో అప్పటి దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ జే--యీ తర్వాత దౌత్య సంబంధాల్లో స్తబ్ధత ఆవరించింది. అప్పుడూ, అంతకుముందూ కుదిరిన ఒప్పందాలు ఆచరణలో కొనసాగుతున్నా ఇరు దేశాల వాణిజ్య లోటుపై మన దేశానికి కొంత అసంతృప్తి ఉంది. ప్రస్తుత ద్వైపాక్షిక వాణిజ్యం 2,700 కోట్ల డాలర్లున్నా, అక్కడినుంచి మనకొచ్చే దిగుమతుల విలువ దాదాపు 2,100 కోట్ల డాలర్లు. మన ఎగుమతుల విలువ 600 కోట్ల డాలర్లు మించదు. ఇందులో సమతౌల్యత సాధించాలని మన దేశం ఎప్పటినుంచో భావిస్తోంది. ఆరోగ్య కారణాలు చూపి, చీడపీడలు చూపి మన సాగు ఉత్పత్తులను దక్షిణ కొరియా అడ్డుకుంటోంది. నౌకా నిర్మాణంలో దక్షిణ కొరియా సాంకేతికతకు ప్రపంచవ్యాప్తంగా మంచిపేరుంది. పర్యావరణ హితమైన, అత్యాధునిక నౌకల నిర్మాణంలో, ఇతర నౌకాసంబంధ కార్యకలాపాల్లో మన దేశానికి సహకరించేందుకు అంగీకరించింది. నౌకాశ్రయాలను సాంకేతికంగా ఉన్నతస్థాయికి తీసుకెళ్లటంతోపాటు ఓడల మరమ్మతుకు, అతి పెద్ద ఓడల నిర్మాణానికి తోడ్పడే భారీ డ్రై డాక్‌ల నిర్మాణంలో పాలుపంచుకునేందుకు ముందుకొచ్చింది. రక్షణ రంగంలో ఇప్పటికే ఉన్న బంధాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఇరు దేశాలూ నిర్ణయించాయి. విమాన విధ్వంసక ఫిరంగులు, క్షిపణి వ్యవస్థలు ఇక్కడే అభివృద్ధిపరచడానికి, అందుకు అవసరమైన అత్యాధునిక సాంకేతికతల్ని బదిలీ చేయటానికి దక్షిణ కొరియా అంగీకరించింది. యుద్ధక్షేత్రంలో చురుగ్గా కదిలి, శత్రుసైన్యాన్ని దీటుగా ఎదుర్కొనగలిగే సెల్ఫ్ ప్రొపెల్డ్ గన్ కె9 వజ్ర కొరియా సహకారంతోనే ఇక్కడ ఉత్పత్తవుతోంది. ఇవిగాక సెమీ కండక్టర్లు, ఫార్మా, జౌళి, ఐటీ రంగాలకు సైతం సహకారం విస్తరించటానికి సంకల్పించారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి అలుముకున్న వర్తమానంలో భిన్న రంగాల్లో మరింత దగ్గరయ్యేందుకు దక్షిణ కొరియా అధినేత పర్యటన దోహదపడుతుంది.

నేటి శుభోదయ
ఆదివారం - 03 -మే - 2026

# ముందస్తు నివారణ చర్యలు, జాగ్రత్తలు పాటిస్తే టైప్ 2 డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు



టైప్-2 డయాబెటిస్ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్న దీర్ఘకాలిక వ్యాధి. ఈ వ్యాధిలో శరీరం గ్లూకోజ్‌ను సరిగ్గా వినియోగించుకోలేకపోతుంది. ప్రధానంగా ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరగడం లేదా శరీరం సరిపడా ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయకపోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. సరైన నియంత్రణ లేకపోతే కిడ్నీ సమస్యలు, అంధత్వం, గుండె జబ్బులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కుటుంబ చరిత్ర టైప్-2 డయాబెటిస్‌కు ముఖ్యమైన రిస్క్ ఫ్యాక్టర్. తల్లిదండ్రులు లేదా సోదరులు ఈ వ్యాధితో బాధపడితే, కుటుంబంలోని ఇతరులకు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీనికి జన్యుపరమైన కారణాలతోపాటు కుటుంబంలో ఒకే విధమైన ఆహార అలవాట్లు, జీవనశైలి కూడా కారణం అవుతాయి. ఇలాంటి కుటుంబాల్లో ఇన్సులిన్ రెసిస్టెన్స్ లేదా మెటబాలిక్ సమస్యలు ముందుగానే కనిపించే అవకాశం ఉంటుంది. అయితే కుటుంబ చరిత్ర ఉన్నా కూడా ముందస్తు జాగ్రత్తలతో ఈ వ్యాధిని నివారించడం లేదా ఆలస్యం చేయడం సాధ్యమేనని నిపుణులు చెబుతున్నారు.

## బరువును నియంత్రించాలి..

మొదటగా బరువును నియంత్రించడం చాలా ముఖ్యం. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామంతో ఆరోగ్యకరమైన బరువును నిర్వహించాలి. ప్రస్తుతం ఉన్న బరువులో కేవలం 5 నుంచి 7 శాతం తగ్గించినా టైప్-2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ముఖ్యంగా పొట్ట చుట్టూ ఉండే కొవ్వు ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు ప్రధాన కారణం కాబట్టి దాన్ని తగ్గించడం అవసరం. రెండవది అధిక ఫైబర్, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారం తీసుకోవాలి. పప్పులు, ఆకుకూరలు, గింజలు, పూర్తి ధాన్యాలు వంటి ఆహారాలు రక్తంలో చక్కెర శోషణను నెమ్మది చేస్తాయి. చక్కెర కలిగిన పానీయాలు, సోడాలు, జ్యూసులను తగ్గించి నీరు లేదా హెర్బల్ టీ వంటి వాటిని తీసుకోవడం మంచిది. ప్లేట్ మెథడ్ పాటించడం ద్వారా సమతుల ఆహారం తీసుకోవచ్చు.

## వ్యాయామం అవసరం..

మూడవది శారీరక చురుకుదనం పెంచాలి. వారానికి కనీసం 150 నిమిషాల మోస్తరు వ్యాయామం చేయాలి. అలాగే వారంలో రెండు సార్లు వెయిట్ ట్రైనింగ్ లేదా బాడీవెయిట్ వ్యాయామాలు చేయడం ద్వారా కండరాల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. నాలుగవది రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. ముఖ్యంగా 35 సంవత్సరాలకు పైబడినవారు లేదా ఇతర ప్రమాద కారకాలు ఉన్నవారు ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, HbA1c వంటి పరీక్షలు చేయించుకోవాలి. ప్రీ-డయాబెటిస్ దశలోనే గుర్తిస్తే జీవనశైలిలో మార్పులతో పూర్తిగా నియంత్రించవచ్చు. అదనంగా రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా పర్యవేక్షించడం అవసరం. ఐదవది రోజువారీ అలవాట్లను మెరుగుపరచాలి. రోజుకు 7-9 గంటల నాణ్యమైన నిద్ర అవసరం. నిద్రలేమి ఇన్సులిన్, ఆకలి నియంత్రణ హార్మోన్లపై ప్రభావం చూపుతుంది. ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా ముఖ్యం, ఎందుకంటే దీర్ఘకాలిక స్ట్రెస్ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. యోగా, ధ్యానం, శ్వాసాభ్యాసాలు ఉపయుక్తంగా ఉంటాయి. అలాగే ధూమపానం మానేయడం చాలా అవసరం, ఎందుకంటే ఇది ఇన్సులిన్ ప్రభావాన్ని తగ్గిస్తుంది.

## ఆరోగ్యకరమైన జీవనశైలితో..

జన్యుపరమైన కారణాలు ఉన్నప్పటికీ అధిక బరువు, కూర్చునే జీవనశైలి, ఒత్తిడి, వయస్సు, Poly cystic Ovary Syndrome, అనారోగ్యకర ఆహారం, ధూమపానం, మద్యం వంటి అంశాలు కూడా టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతాయి. కుటుంబ చరిత్ర ఉన్నవారు కూడా ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా టైప్-2 డయాబెటిస్‌ను నియంత్రించవచ్చు లేదా దాని ప్రారంభాన్ని ఆలస్యం చేయవచ్చు. చిన్న చిన్న మార్పులు దీర్ఘకాలికంగా పెద్ద ఫలితాలను ఇస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# రోజూ టీ లేదా కాఫీ తాగితే మెదడు ఆరోగ్యంగా ఉంటుంది.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..



రోజువారీ జీవితంలో చాలా మందికి కాఫీ అంటే ఎనర్జీకి ప్రధాన ఆధారం. ఉదయం ఒక కప్పు కాఫీ లేకుండా రోజు ప్రారంభించలేని వారు కూడా ఉన్నారు. ఇప్పటికే కాఫీకి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిసిన విషయమే. తాజాగా వచ్చిన ఒక అధ్యయనం ప్రకారం కాఫీ లేదా టీని మితంగా తీసుకోవడం డిమెన్షియా ప్రమాదాన్ని తగ్గించి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని వెల్లడైంది. ఈ అధ్యయనాన్ని మాస్ జనరల్ బ్రిఘమ్, హార్వర్డ్ టీ.హెచ్. చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, బ్రాడ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎంఐటీ అండ్ హార్వర్డ్ పరిశోధకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఫలితాలను జామా జర్నల్‌లో ప్రచురించారు. పరిశోధకులు నర్సెస్ హెల్త్ స్టడీ, హెల్త్ ప్రొఫెషనల్స్ ఫాలో-అప్ స్టడీ నుంచి సేకరించిన డేటాను విశ్లేషించారు. ఈ పరిశోధనలో మొత్తం 1,31,821 మంది పాల్గొన్నారు. వీరిని గరిష్టంగా 43 సంవత్సరాల పాటు పరిశీలించగా, సగటున 36.8 సంవత్సరాల ఫాలో-అప్ కొనసాగింది. ఈ కాలంలో 11,033 మందికి డిమెన్షియా వృద్ధి చెందినట్లు గుర్తించారు.

## 18 శాతం వరకు తగ్గిన డిమెన్షియా ప్రమాదం..


కాఫీ, టీ, డికాఫ్ కాఫీ వినియోగాన్ని ఆహార ప్రశ్నావళుల ద్వారా అంచనా వేసి, వయసు, వ్యాయామం, ధూమపానం, జన్యుపరమైన అంశాలు వంటి ఇతర ప్రభావాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అధ్యయనం ప్రధానంగా వెల్లడించిన విషయం ఏమిటంటే, కాఫీని ఎక్కువగా తీసుకునేవారిలో డిమెన్షియా ప్రమాదం సుమారు 18 శాతం వరకు తక్కువగా ఉన్నట్లు తేల్చారు. అలాగే వీరిలో జ్ఞాపకశక్తి తగ్గుదల (కాగ్నిటివ్ డిక్లైన్) తక్కువగా ఉండటంతో పాటు, మెదడు పనితీరు మెరుగ్గా ఉన్నట్లు గుర్తించారు. టీ తాగే వారిలో కూడా ఇలాంటి ప్రయోజనాలే కనిపించాయి. అయితే డికాఫ్ కాఫీకి ఈ ప్రయోజనాలు కనిపించలేదు. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, కాఫీ, టీ లోని కెఫీన్ ఈ రక్షణాత్మక ప్రభావానికి కారణమై ఉంటుందని భావిస్తున్నారు. అయితే దీనిపై మరింత పరిశోధన అవసరమని వారు స్పష్టం చేశారు. అలాగే జన్యుపరమైన ప్రమాదం ఎక్కువగా ఉన్నవారిలో కూడా ఈ ప్రయోజనాలు సమానంగా కనిపించాయి. రోజుకు 2-3 కప్పుల కాఫీ లేదా 1-2 కప్పుల టీ తీసుకోవడం ఉత్తమ మోతాదుగా ఈ అధ్యయనం సూచిస్తోంది. దీనికంటే ఎక్కువ తీసుకున్నా పెద్దగా హానికరం కాలేదని కూడా పరిశోధకులు పేర్కొన్నారు.

## డిమెన్షియా కేసులు పెరిగే అవకాశం..

భారతీయుల దృష్టిలో చూస్తే టీ (చాయ్) చాలా మందికి రోజువారీ అలవాటు. ఇది కేవలం పానీయం మాత్రమే కాకుండా సంస్కృతిలో భాగం. 2050 నాటికి డిమెన్షియా కేసులు గణనీయంగా పెరిగే అవకాశముందని అంచనాలు చెబుతున్నాయి. నగర జీవనశైలిలో ఒత్తిడి, కాలుష్యం, కూర్చునే పనులు ఎక్కువగా ఉండటం వల్ల ఈ ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కాఫీ లేదా టీని మితంగా తీసుకోవడం ఒక చిన్న ఉపయోగకరమైన మార్గంగా మారే అవకాశాలు ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే దీనితో పాటు వ్యాయామం, సరైన నిద్ర, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండే ఆహారం, ఉదాహరణకు పసుపు, ఆకుకూరలు వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం కూడా చాలా అవసరం. కాఫీ లేదా టీ ఒక్కటే పరిష్కారం కాదు కానీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకునే పజిల్‌లో ఒక ముఖ్యమైన భాగంగా ఉపయోగపడే అవకాశాలు ఉంటాయని సైంటిస్టులు సూచిస్తున్నారు

# రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే శరీరంలో నిజంగా ఏం జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? చాలా మంది ఇది కేవలం ఆకలి తగ్గడానికే సహాయపడుతుందని భావిస్తారు. కానీ శరీరంలో జరిగే మార్పులు అంతకంటే చాలా పెద్దవిగా ఉంటాయి. నిద్రకు ముందు పొట్టకు సరైన విశ్రాంతి ఇచ్చినప్పుడు, శరీరం జీర్ణక్రియపై కాకుండా రిపేర్ (పునరుద్ధరణ) పనులపై దృష్టి పెడుతుంది. దీని వల్ల గట్ (జీర్ణ వ్యవస్థ) రిథమ్ నుంచి నిద్ర ప్యాటర్న్స్ వరకు అనేక మార్పులు జరుగుతాయి. రాత్రిపూట త్వరగా తినడం వల్ల శరీరంలో జరిగే మార్పుల గురించి వైద్యులు వివరిస్తున్నారు. మొదటగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల జీర్ణవ్యవస్థ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో కూడా పని చేస్తూనే ఉంటుంది. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, రాత్రి భోజనం ఆలస్యంగా చేయడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది, ఆమ్లత్వం (ఆసిడిటీ) పెరుగుతుంది.



## సులభంగా బరువు తగ్గవచ్చు..

అయితే త్వరగాఆ భోజనం చేస్తే గట్ ఒక నియమిత రిథమ్‌కి అలవాటు పడుతుంది. దీంతో ఉబ్బరం, జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అలాగే నిద్ర నాణ్యత సహజంగా మెరుగవుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీరం యాక్టివ్‌గా పనిచేయాల్సి వస్తుంది. హార్ట్ రేట్, శరీర ఉష్ణోగ్రత పెరుగుతాయి. దీంతో నిద్రపోవడం కష్టమవుతుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ స్లీప్ మెడిసిన్ ప్రకారం, నిద్రకు ముందు భోజనానికి కనీసం 2-3 గంటలు వ్యవధి ఉండాలి. దీని వల్ల రాత్రి మధ్యలో లేవడం తగ్గుతుంది. మూడు నెలల్లో ఇది సహజ నిద్ర చక్రాన్ని బలోపేతం చేస్తుంది.అదే విధంగా ఆకలి హార్మోన్ల సమతుల్యం అవుతాయి. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల గ్రెలిన్, లెప్టిన్ అనే ఆకలి నియంత్రణ హార్మోన్లు అసమతుల్యం అవుతాయి. హార్వర్డ్ మెడికల్ స్కూల్ అధ్యయనం ప్రకారం, రాత్రి ఆలస్యంగా తినడం వల్ల మరుసటి రోజు ఎక్కువ ఆకలి వేస్తుంది. అయితే రాత్రిపూట త్వరగా తింటే హార్మోన్లు మళ్లీ సహజ స్థితికి వస్తాయి, అనవసరంగా తినాలనిపించడం తగ్గుతుంది. అంతేకాకుండా బరువు, మెటబాలిజం మెరుగవుతాయి. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల అదనపు కాలరీలు శరీరంలో చేరుతాయి.

## డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు..

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి, శరీరం నిల్వ ఉన్న ఎనర్జీని సరిగ్గా వినియోగించుకోవడం మొదలుపెడుతుంది. కొందరికి ప్రత్యేకంగా డైట్ చేయకపోయినా క్రమంగా బరువు తగ్గడం కనిపిస్తుంది. అలాగే గట్ మైక్రోబయోమ్ (మంచి బ్యాక్టీరియా) మెరుగవుతుంది. రాత్రి ఆలస్యంగా తింటే గట్‌లోని మంచి బ్యాక్టీరియా సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. రాత్రి విరామం ఇవ్వడం వల్ల ఈ బ్యాక్టీరియా పునరుద్ధరణకు సమయం దొరుకుతుంది. దీంతో జీర్ణక్రియ మెరుగవడం, ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గడం, ఇమ్యూనిటీ బలపడడం జరుగుతుంది. మల విసర్జన క్రమబద్ధంగా మారుతుంది. వీటితో పాటు ఆసిడ్ రిఫ్లక్స్ తగ్గుతుంది. రాత్రి తిన్న వెంటనే పడుకోవడం వల్ల గుండెల్లో మంట (ఆసిడ్ రిఫ్లక్స్) ఎక్కువగా ఉంటుంది. అయితే త్వరగా భోజనం చేస్తే జీర్ణవ్యవస్థపై ఒత్తిడి తగ్గి ఈ సమస్యలు క్రమంగా తగ్గుతాయి. అయితే రాత్రి భోజనం త్వరగా చేయడం వల్ల లాభాలు చాలా త్వరగా ప్రారంభమై క్రమంగా పెరుగుతాయి. చిన్న అలవాటు మార్పు కూడా శరీర ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపగలదని నిపుణులు తెలియజేస్తున్నారు

# అభిషేక్ విధ్వంసం.. సెంచరీతో ఉప్పల్‌లో ఉప్పెన!

ఐపీఎల్‌లో అభిషేక్ మళ్లీ విధ్వంసం సృష్టించాడు. తనకే సాధ్యమైన రీతిలో ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడిన అతను సెంచరీతో ఉప్పల్ మైదానంలో ఉప్పెన సృష్టించాడు. బౌండరీలతోనే సరిగ్గా 100 పరుగులు రాబట్టిన అభిషేక్‌కు క్లాసెన్, ఇషాన్ కిషన్, హెడ్ కూడా అండగా నిలవడంతో హైదరాబాద్ భారీ స్కోరుతో ప్రత్యర్థికి సవాల్ విసిరింది. అయితే ఢిల్లీ బ్యాటింగ్ ఏమాత్రం రైజర్స్‌కు సరితూగలేకపోయింది. ఏ దశలోనూ కావాల్సిన దూకుడును ప్రదర్శించని క్యాపిటల్స్ లక్ష్యానికి చాలా దూరంలో నిలిచిపోయింది. సమష్టి బౌలింగ్‌తో రైజర్స్ ఢిల్లీని పడగొట్టి వరుసగా మూడో విజయాన్ని అందుకుంది.

హైదరాబాద్: సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. మంగళవారం ఉప్పల్ స్టేడియంలో దాదాపు ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో రైజర్స్ 47 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అభిషేక్ శర్మ (68 బంతుల్లో 135 నాటౌట్; 10 ఫోర్లు, 10 సిక్స్‌లు) ఐపీఎల్‌లో తన రెండో సెంచరీతో చెలరేగగా... హెన్రిచ్ క్లాసెన్ (13 బంతుల్లో 37 నాటౌట్; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), ట్రవిస్ హెడ్ (26 బంతుల్లో 37; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. అనంతరం ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 195 పరుగులు సాధించింది. నితీశ్ రాణా (30 బంతుల్లో 57; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీ చేయగా... సమీర్ రిజ్వీ (28 బంతుల్లో 41; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), కేఎల్ రాహుల్ (23 బంతుల్లో 37; 1 ఫోర్, 3 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు. సన్‌రైజర్స్ బౌలర్ ఇషాన్ మలింగకు 4 వికెట్లు దక్కాయి.

## భారీ భాగస్వామ్యాలు...

తొలి నాలుగు ఓవర్లలో 6 ఫోర్లతో 36 పరుగులు రాబట్టిన రైజర్స్ ఇన్నింగ్స్ నితీశ్ రాణా వేసిన ఐదో ఓవర్‌తో ఊపందుకుంది. ఈ ఓవర్లో అభిషేక్, హెడ్ కలిసి 3 సిక్స్‌లు బాదడంతో 20 పరుగులు వచ్చాయి. పవర్‌ప్లేలో టీమ్ 67 పరుగులు సాధించింది. అనంతరం 25 బంతుల్లో అభిక్ అర్ధసెంచరీ పూర్తి కాగా, అక్షర్ ఓవర్లో భారీ షాట్‌కు ప్రయత్నించి హెడ్ వెనుదిరిగాడు. అయితే మరోవైపు అభిషేక్ దూకుడు కొనసాగగా, ఇషాన్ కిషన్ (13 బంతుల్లో 25; 2 ఫోర్లు, 1 సిక్స్) కూడా తన ధాటిని ప్రదర్శించాడు. వీరిద్దరు కలిసి కుల్దీప్ ఓవర్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 22 పరుగులు రాబట్టారు. 86 పరుగుల వద్ద



డీప్ బ్యాక్‌వర్డ్‌లెగ్‌లో రాణా క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన అభిషేక్ శర్మ... రాణా ఓవర్లో వరుసగా 6, 6, 4 బాదాడు. ఈ క్రమంలో 47 బంతుల్లో అతని సెంచరీ పూర్తయింది. అయితే అదే ఓవర్లో దురదృష్టవశాత్తూ రిటర్న్‌లో బౌలర్ చేతికి తగిలిన బంతి నాన్‌స్ట్రయికింగ్ స్టంప్స్‌ను పడగొట్టడంతో కిషన్ రనౌటయ్యాడు. అయితే చివరి ఐదు ఓవర్లలో అభిషేక్ ను ఆపడంలో ఢిల్లీ సఫలం అయింది. ఈ 30 బంతుల్లో 17 బంతులు ఆడిన అభిషేక్ 2 ఫోర్లతో 20 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మరోవైపు ఉన్న క్లాసెన్ మాత్రం తనదైన శైలిలో చెలరేగడంతో భారీ స్కోరు సాధ్యమైంది. ఎన్‌గిడి ఓవర్లో రెండు వరుస సిక్స్‌లు కొట్టిన అతను... ముకేశ్ వేసిన చివరి ఓవర్లో 2 ఫోర్లు, సిక్స్ కొట్టాడు.

## మిల్లర్ విఫలం...

ఈ మ్యాచ్‌తోనే ఐపీఎల్‌లో అడుగు పెట్టిన పేసర్ మదుషంక చక్కటి బౌలింగ్ ప్రదర్శన కనబర్చాడు. తన 3 ఓవర్ల తొలి స్పెల్‌లో 24 పరుగులే ఇచ్చి?చన అతను నిసాంక (8) వికెట్ తీశాడు. మరోవైపు నితీశ్ రెడ్డి వేసిన రెండు ఓవర్లలో రాణా, రాహుల్ కలిసి 2 సిక్స్‌లు, 3 ఫోర్లతో 29 పరుగులు రాబట్టడంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 59 పరుగులకు చేరింది. శివాంగ్ ఓవర్లో వరుసగా 6, 6, 4 కొట్టిన రాణా 27 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే రాహుల్‌ను సాకిబ్ వెనక్కి పంపించగా, తర్వాతి ఓవర్లో మలింగ వరుస బంతుల్లో రాణా, మిల్లర్ (0)లను అవుట్ చేయడంతో రైజర్స్ పైచేయి సాధించింది. ఆ తర్వాత రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్ (16 బంతుల్లో 27; 3 ఫోర్లు, 1 సిక్స్) కలిసి పోరాడినా లాభం లేకపోయింది. 26 బంతుల్లో 77 పరుగులు చేయాల్సిన దశలో స్టబ్స్ అవుట్ కావడంతో ఢిల్లీ గెలుపు దారులు మూసుకుపోయాయి.


## స్కోరు వివరాలు

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (నాటౌట్) 135; హెడ్ (సి) రిజ్వీ (బి) అక్షర్ 37; ఇషాన్ కిషన్ (రనౌట్) 25; క్లాసెన్ (నాటౌట్) 37; ఎక్స్‌ట్రాలు 8; మొత్తం (20 ఓవర్లలో 2 వికెట్లకు) 242. వికెట్ల పతనం: 1-97, 2-176.

బౌలింగ్: ముకేశ్ కుమార్ 4-0-53-0, నితీశ్ రాణా 4-0-55-0, ఎన్‌గిడి 4-0-41-0, అక్షర్ పటేల్ 2-0-23-1, కుల్దీప్ 2-0-30-0, నటరాజన్ 4-0-40-0.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: నిసాంక (సి) (సబ్) లివింగ్‌స్టోన్ (బి) మదుషంక 8; రాహుల్ (సి) అభిషేక్ (బి) సాకిబ్ 37; నితీశ్ రాణా (సి) అభిషేక్ (బి) మలింగ 57; రిజ్వీ (సి) మదుషంక (బి) దూబే 41; మిల్లర్ (బి) మలింగ 0; స్టబ్స్ (సి) సాకిబ్ (బి) మలింగ 27; అశుతోష్ (సి) అనికేత్ (బి) మలింగ 14; అక్షర్ (సి) నితీశ్ (బి) దూబే 2; కుల్దీప్ (నాటౌట్) 1; ఎన్‌గిడి (సి) మదుషంక (బి) దూబే 0; ఎక్స్‌ట్రాలు 8; మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 195. వికెట్ల పతనం: 1-21, 2-107, 3-107, 4-107, 5-166, 6-186, 7-192, 8-195, 9-195. బౌలింగ్: మదుషంక 4-0-36-1, నితీశ్ రెడ్డి 4-0-57-0, ఇషాన్ మలింగ 4-0-32-4, సాకిబ్ 4-0-29-1, శివాంగ్ 2-0-28-0, హర్‌ఈ?ష దూబే 2-0-12-3.

# ఆ పంజాబ్ ఆటగాడు వైభవ్ కంటే సమర్థుడు.. అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు



భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇద్దరు యువ క్రికెటర్లను ఉద్దేశిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ?రాజస్థాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ?కంటే పంజాబ్ యువ కెరటం? ప్రియాంశ్ ఆర్య చాలా సమర్థుడని అభిప్రాయపడ్డాడు. తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ.. ప్రియాంశ్‌ను ప్రత్యేకంగా ప్రశంసించాడు. వైభవ్, అయుశ్ మాత్రే వంటి యువ ఆటగాళ్లతో పోలిస్తే ప్రియాంశ్ ఓ మెట్టు ముందున్నాడని అన్నాడు. ఎవరినీ తక్కువ చేయడం? లేదని చెబుతూనే.. ప్రియాంశ్ వద్ద ఉన్న షాట్‌ల వైవిధ్యం, పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడగల సామర్థ్యం ఉందని కితాబునిచ్చాడు. ఈ లక్షణాలు ప్రియాంశ్‌ను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని తెలిపాడు. కాగా, అశ్విన్ పొగడ్తలకు అనుగుణంగానే ప్రియాంశ్ ఈ ఐపీఎల్ సీజన్‌లో చెలరేగి ఆడుతున్నాడు. 5 మ్యాచ్‌ల్లో 248.24 స్ట్రయిక్‌రేట్‌తో 211 పరుగులు చేసి లీడింగ్ రన్‌స్కోరర్ల జాబితాలో ముందువరుసలో ఉన్నాడు. ఈ సీజన్‌లో పంజాబ్ సాధిస్తున్న వరుస విజయాల్లో ప్రియాంశ్‌ది ప్రధానపాత్ర. తాజాగా లక్నో 37 బంతుల్లో 93 పరుగులు చేసిన ఇన్నింగ్స్ అతని కెరీర్ మొత్తంలో హైలైట్‌గా నిలిచింది. ఇలాంటి ప్రదర్శనలే అశ్విన్ వంటి సీనియర్ ఆటగాళ్లను ఆకట్టుకున్నాయి. వైభవ్ విషయానికొస్తే.. ఈ బుడ్డోడు కూడా తక్కువేమీ తినలేదు. ఈ సీజన్‌లో దాదాపు ప్రతి మ్యాచ్‌లో రెచ్చిపోయాడు. సీఎస్‌కే, ఆర్సీబీపై చేసిన మెరుపు హాఫ్ సెంచరీలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఆర్సీబీపై ఆడిన ఇన్నింగ్స్ (26 బంతుల్లో 78 పరుగులు) అతని టాలెంట్‌ను ప్రపంచానికి మరోసారి రుచి చూపించింది. అయితే ఇటీవల మ్యాచ్‌లలో అతని జట్టు విజయం సాధించకపోవడం కొంత నిరాశ కలిగించింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 6 మ్యాచ్‌లు ఆడిన వైభవ్.. 236.54 స్ట్రయిక్‌రేట్‌తో 246 పరుగులు చేసి టాప్-5 లీడింగ్ స్కోరర్ల జాబతాలో ఉన్నాడు. మాత్రే విషయానికొస్తే.. ఇతగాడు కూడా ఈ సీజన్‌లో మంచి ఫామ్‌లో ఉన్నాడు. అయితే దురదృష్టవశాత్తు గాయం కారణంగా సీజన్ మొత్తానికే దూరమయ్యాడు. ఆయుశ్ ఈ సీజన్‌లో ఆడిన 6 మ్యాచ్‌ల్లో 201 పరుగులు చేసి సీఎస్‌కే తరపున నిలకడ ప్రదర్శనలు చేసిన ఆటగాడిగా నిలిచాడు. మొత్తంగా అశ్విన్ వ్యాఖ్యలు ఎవరిని తగ్గించడానికి చేసినవిగా కనిపించలేదు. ప్రతిభను గుర్తించడంలో భాగంగా చేసినవిగా స్పష్టమయ్యాయి. ప్రియాంశ్‌తో పోలిస్తే వైభవ్‌కు అధిక హైప్ దక్కింది. టాలెంట్ విషయం పక్కన పెడితే, ఏజ్ అతనికి అడ్వాంటేజ్‌గా మారింది. 14-15 ఏళ్ల వయసులో వైభవ్ రెచ్చిపోతున్న విధానం అందరిని ఆకట్టుకుంటుంది. అతడు షాట్లు ఆడే స్టైల్ చూడముచ్చటగా ఉంటుంది. ప్రియాంశ్ సైతం ఇలాగే ఆడుతున్నా, వయసులో వైభవ్ కంటే కాస్త పెద్ద వాడు (24) కావడం, అతనికి ఆశించిన గుర్తింపు దక్కనివ్వలేదు.

నేటి శుభోదయ



# స్టైలిష్ లుక్ లో తమన్నా.. ఇలా ఎప్పుడైనా చూశారా

**బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న తమన్నా భాటియా మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు.**





బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న తమన్నా భాటియా మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. షూటింగ్స్ తో బిజీగా ఉన్నప్పటికీ, అభిమానులతో టచ్ లో ఉండేందుకు ఆమె ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఫోటోలు, అభిప్రాయాలు పంచుకుంటూ వస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు, పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల జరిగిన అత్యంత ప్రభావవంతమైన యువ భారతీయులు 2026 అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న తమన్నా, ఆ ఎక్స్పీరియన్స్ ను అభిమానులతో పంచుకున్నారు. ఆ సందర్భంగా ఆమె రాసుకొచ్చిన ఎమోషనల్ కామెంట్స్ అందరి దృష్టి ఆకర్షిస్తున్నాయి. ఆ ఈవెంట్ లో ఉన్న ఎన్విరాన్మెంట్, సహచరుల మధ్య ఉన్న అనుబంధం తనకు ఎంతో ప్రత్యేకంగా అనిపించిందని పేర్కొంది. దీపావళికి హాట్ హాట్ అప్‌డేట్! 'ఆ రాత్రి ఇప్పటికీ నా మనసులో ఉంది. అందరూ ఒకరికి ఒకరు సపోర్ట్ చేస్తూ, నిజమైన ఆనందాన్ని పంచుకున్నారు. విభిన్న రంగాల్లో ఉన్న వ్యక్తుల ప్రయాణాలను చూసి గర్వంగా అనిపించింది' అని ఆమె తన పోస్ట్ లో తెలిపారు. సహచరులు ఒకరిని ఒకరు అభినందించుకోవడం, ఎంకరేజ్ చేసుకోవడం వంటి అంశాలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని వెల్లడించారు తమన్నా. అలాగే ఆ రోజు తాను ఎలా రెడీ అయ్యారో అమ్మడు వివరించారు. సాధారణంగా తొందరపడే తనకు, ఈసారి మాత్రం ప్రతి అంశాన్ని ఆస్వాదిస్తూ నెమ్మదిగా రెడీ అయ్యానని చెప్పింది.

డ్రెస్సింగ్ నుంచి స్టైలింగ్ వరకు ప్రతి చిన్న విషయానికీ ఇంపార్టెన్స్ ఇచ్చినట్లు వెల్లడించింది. ఆ ప్రాసెస్ ను ఎంతో ఎంజాయ్ చేశానని తెలిపింది. ఆ ఈవెంట్ లో తమన్నా ధరించిన డ్రెస్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

బ్లూ కలర్ లో క్రేజీ చెక్స్ డిజైన్ తో ఉన్న ఆ అవుట్ ఫిట్ లో ఆమె చాలా స్టైలిష్ గా కనిపించింది. కేప్ తో కూడిన ఆ లుక్ లో పవర్, ప్లేఫుల్ నెస్ రెండూ కలిసినట్లు అనిపించిందని ఆమె పేర్కొంది. తన పర్సనాలిటీ రిఫ్లెక్ట్ చేసేలా ఆ లుక్ ఉండటం మరింత ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు తమన్నా. 'ఆ రోజు పూర్తిగా ఆనందంతో నిండిపోయింది. అలాంటి రోజులు తొందరగా ముగించకుండా ఆస్వాదించాలి. నిజమైన సెలబ్రేషన్ అంటే మనుషులతో కలిసి పంచుకునే ఆనందం' అంటూ తన భావాలను వ్యక్తం చేసింది. ఆ అనుభవం తనకు ఎంతో ప్రత్యేకమని, జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకంగా మిగిలిపోతుందని చెప్పింది. తమన్నా పోస్ట్ కు ఫ్యాన్స్ నుంచి సూపర్ వస్తోంది. ఆమె స్టైల్, ఆలోచనలు, క్యాప్షన్ ను ప్రశంసిస్తూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఆమె అవుట్ ఫిట్, ఫోటో షూట్ పై ప్రశంసల వర్షం కురుస్తోంది. సోషల్ మీడియాలో ఆమె ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇలా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటూ అభిమానులతో పంచుకుంటూ తమన్నా మరోసారి అందరి మనసులు గెలుచుకున్నారని చెప్పాలి.

# బుచ్చిబాబు స్ట్రాటజీకి చరణ్ డెడికేషన్ తోడైతే..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో రూపొందుతున్న పెద్ది చిత్రంపై అనౌన్స్మెంట్ నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో రూపొందుతున్న పెద్ది చిత్రంపై అనౌన్స్మెంట్ నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ఆ ప్రాజెక్టు గురించి ఇండస్ట్రీలో వినిపిస్తున్న మాట ఒకటే.. 'బుచ్చిబాబు స్ట్రాటజీకి చరణ్ డెడికేషన్ తోడైతే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ అవ్వడం ఖాయం' అన్నదే. నిజానికి ఉప్పెనతోనే వంద కోట్ల క్లబ్ లో చేరిన బుచ్చిబాబుకు ఇది రెండో చిత్రం. రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోతో అవకాశం రావడం విశేషం. ఆ అవకాశాన్ని యూజ్ చేసుకోవాలనే లక్ష్యంతో దర్శకుడు ఎంతో జాగ్రత్తగా ముందుకెళ్తున్నట్లు సమాచారం. సాధారణంగా స్టార్ హీరోల సినిమాలు కొన్నేళ్ల పాటు నిర్మాణ దశలో ఉండటం చూస్తుంటాం. అయితే పెద్ది మాత్రం దాదాపు ఏడాది కాలంలోనే షూటింగ్ పూర్తి దశకు చేరుకోవడం విశేషం. చిత్రీకరణ లాస్ట్ లో ఉన్నప్పటికీ, క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగిస్తున్నారు. రెండు సార్లు విడుదల వాయిదా పడినా, సినిమాపై ఎలాంటి నెగిటివ్ టాక్ రాకుండా దర్శకుడు ప్లానింగ్ మాత్రం సూపర్. ఈ క్రమంలో ఆయన స్ట్రాటజీ క్లియర్ గా కనిపిస్తోంది. ఇక రామ్ చరణ్ విషయానికి వస్తే, గత చిత్రం గేమ్ ఛేంజర్ నిరాశపరిచిన నేపథ్యంలో పెద్దితో గట్టి కమ్ బ్యాక్ ఇవ్వాలనే ప్లాన్ తో ఉన్నారు. అందుకే ఆయన కంప్లీట్ డెడికేషన్ తో పని చేస్తున్నట్లు తెలుస్తోంది. కొత్త లుక్, విభిన్న గెటప్ తో ప్రేక్షకుల ముందుకు రావడానికి కష్టపడుతున్నారు. అంతేకాకుండా, ఇతర ప్రాజెక్టులను పక్కనపెట్టి పెద్దిపైనే దృష్టి పెట్టడం ఆయన డెడికేషన్ ను చూపిస్తోంది. 1980ల నాటి ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే రా అండ్ రస్టిక్ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న పెద్దిలో రామ్ చరణ్ పహిల్వాన్ పాత్రలో కనిపించనుండగా, ఆయన సరసన జాన్వీ కపూర్ అచియమ్మగా నటిస్తున్నారు. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, బొమన్ ఇరానీ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. గ్రామీణ క్రీడ కుస్తీ చుట్టూ తిరిగే కథలో ఎమోషన్స్, విలేజ్ పాలిటిక్స్ ప్రధానంగా ఉండనున్నాయి. రామ్ చరణ్ తన పాత్ర కోసం ఉత్తరాంధ్ర యాసను ప్రత్యేకంగా నేర్చుకోవడం విశేషం. సుమారు రూ.400 కోట్ల భారీ బడ్జెట్ తో వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ నిర్మిస్తున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం, ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ చిత్రానికి మెయిన్ అసెట్స్. మొదట ఏప్రిల్ 30న విడుదల చేయాలని భావించిన ఆ చిత్రం, షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల కారణంగా వాయిదా పడింది. ఇప్పుడు జూన్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. మొత్తానికి, బుచ్చిబాబు స్ట్రాటజీకి రామ్ చరణ్ డెడికేషన్ కలిసొస్తే పెద్ది బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించే అవకాశాలు ఫుల్ గా ఉన్నాయి.

# సింపుల్ వాక్.. కట్టిపడేస్తున్న జాన్వీ కపూర్!

**తాజాగా మరో ఈవెంట్ లో పాల్గొని..**






ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ... దివంగత నటీమణి , అందాల తార శ్రీదేవి ప్రముఖ బాలీవుడ్ నిర్మాత బోణీకపూర్ వారసురాలు జాన్వీ కపూర్ గురించి పరిచయాల ప్రత్యేకంగా అవసరం లేదు. అందం అభినయంతో గ్లామర్ ఒలకబోస్తూ ప్రేక్షక లోకాన్ని ఫిదా చేస్తున్న ఈ అమ్మడు తల్లి తర్వాత అంతటి రేంజ్ దక్కించుకోవడానికి తెగ ప్రయత్నాలు చేస్తోంది. బాలీవుడ్ లోనే సినిమాలు చేయకుండా తన టాలెంట్ ను తన క్రేజ్ ను దేశవ్యాప్తంగా విస్తరించడానికి ఇప్పుడు సౌత్ సినిమాలలో కూడా అవకాశాలు అందుకుంటూ బిజీగా మారింది. అంతేకాదు ఫ్యాషన్ వీక్ లలో కూడా సందడి చేస్తున్న ఈమె.. తాజాగా మరో ఈవెంట్ లో పాల్గొని..తన డ్రెస్సింగ్ స్టైల్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ.

అసలు విషయంలోకి వెళ్తే.. ఇటీవల జరిగిన ఫెంటీ ఈవెంట్ లో జాన్వీ కపూర్ మైక్రో మినీ డ్రెస్ లో కనిపించే సందడి చేసింది. తన బోల్డ్ డ్రెస్సింగ్ స్టైల్ తో గ్లామర్ ను ఒలకబోసింది. అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్ కి పేరు గాంచిన ఈ ముద్దుగుమ్మ.. తరచుగా తన స్టైల్ తో అందరి దృష్టిని ఆకర్షిస్తూ.. ఇప్పుడు ఈ ఈవెంట్లో హీట్ కూడా పెంచేసింది. ఇక జాన్వీ కపూర్ ధరించిన డ్రెస్ విషయానికి వస్తే.. మెత్తటి కౌల్ నెక్ లైన్ తో కూడిన హాఫ్ షోల్డర్, డ్రేప్డ్ వైట్ టాప్ ను ధరించింది. అసమానమైన సిల్హౌట్ ఒక ఆధునిక శిల్పకళాత్మకమైన రూపాన్ని జోడించింది అనడంలో సందేహం లేదు. శాటిన్ లాంటి ఫ్యాబ్రిక్ చూపరులకు విలాసవంతమైన అనుభూతిని అందిస్తోంది. మొత్తానికి అయితే ఈమె ఈ ఈవెంట్లో తన డ్రెస్సింగ్ స్టైల్ తోనే కాదు సింపుల్ వాక్ తో అందరి హృదయాలను దోచుకుంది. మొత్తానికి అయితే జాన్వి కపూర్ లేటెస్ట్ ఔట్ ఫిట్ అందరిని ఆకట్టుకుంది అనడంలో సందేహం లేదు.

జాన్వీ కపూర్ విషయానికి వస్తే.. 2018లో ధడక్ అనే సినిమా ద్వారా సినీ రంగంలోకి అడుగు పెట్టింది. ఘోస్ట్ స్టోరీస్ సినిమాతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్న జాన్వి కపూర్ 2024 వరకు హిందీలోనే సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. తన తల్లి కోరిక మేరకు జూనియర్ ఎన్టీఆర్ తో తన తొలి తెలుగు సినిమా చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర మొదటి భాగంలో నటించి పల్లెటూరి అమ్మాయి పాత్రలో అందరి దృష్టిని ఆకట్టుకుంది. హోమ్ బౌండ్ సినిమాతో మరోసారి ఆకట్టుకున్న ఈమె.. పరమ్ సుందరి , సన్నీ సంస్కారీకి తులసీ కుమారి ఇలా పలు చిత్రాలలో నటించిన జాన్వి కపూర్ ప్రస్తుతం రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న పెద్ది సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది.. ఇందులో అచ్చియమ్మ అనే పాత్ర పోషిస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ సినిమాను జూన్ నెలలో విడుదల చేయబోతున్నారు.

# గ్లామర్ షోతో కవ్వించడంలో ప్రగ్య తర్వాతే

**టాలీవుడ్ ట్యాలెంటెడ్ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ తనదైన అందం గ్లామర్ షోతో కుర్రకారును కవ్వించడంలో ఎప్పుడూ ముందుంటుంది.**



టాలీవుడ్ ట్యాలెంటెడ్ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ తనదైన అందం- గ్లామర్ షోతో కుర్రకారును కవ్వించడంలో ఎప్పుడూ ముందుంటుంది. -కంచె- సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ సుందరి..ఆ తర్వాత బాలకృష్ణ సరసన -అఖండ- వంటి భారీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అయినా ఆశించిన స్థాయిలో అవకాశాలను దక్కించుకోవడంలో ప్రగ్య తడబడుతోంది. అయితే సోషల్ మీడియా వేదికగా తన గ్లామర్ పవర్ చూపిస్తూ ఫాలోయింగ్‌ను నిలబెట్టుకోవడంలో ప్రగ్యా తర్వాతే ఎవరైనా అనిపించు కుంటోంది.

తాజాగా ప్రగ్యా జైస్వాల్ ఇన్‌స్టాలో షేర్ చేసిన ఒక రీల్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. బ్లాక్ కలర్ హాఫ్ షోల్డర్ ఫ్రాక్ ధరించి ఈ బ్యూటీ ఇచ్చిన స్టైకింగ్ ఫోజులు నెటిజన్ల మైండ్ బ్లాక్ చేస్తున్నాయి. ఈ డ్రెస్సులో ప్రగ్యా తన పర్ఫెక్ట్ బాడీ కర్వ్‌లను ప్రదర్శిస్తూ.. కెమెరా ముందు కిల్లింగ్ లుక్స్‌తో సెగలు పుట్టిస్తోంది. కేవలం అందం మాత్రమే కాకుండా ప్రగ్య క్యారీ చేసిన స్టైల్, ఫ్యాషన్ సెన్స్ ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

ప్రస్తుతం ప్రగ్యాకు టాలీవుడ్‌లో కొత్త అవకాశాలు కొంతమేర తగ్గాయి. టాలీవుడ్ తర్వాత బాలీవుడ్‌లో పాగా వేయాలని ఈ బ్యూటీ గట్టిగానే కలలు కంది. హిందీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా ఎదగాలని ప్రయత్నాలు చేసినా.. అక్కడ కూడా తనకు ఆశించిన స్థాయిలో బ్రేక్ లభించలేదు. దీంతో కొంత నిరాశ చెందిన ప్రగ్య ఒక సెలబ్రిటీగా తనకున్న గుర్తింపును కాపాడుకుంటూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తోంది. సినిమాలు తక్కువగా ఉన్నా.. ప్రగ్యా జైస్వాల్ తన పాపులారిటీని క్యాష్ చేసుకుంటోంది. ప్రముఖ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. అప్పుడప్పుడు టీవీ ప్రకటనల్లో కనిపిస్తూ మంచిగానే ఆర్జిస్తోంది. గ్లామర్ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే కేవలం సినిమాలే కాదు... నిరంతరం వార్తల్లో ఉండటం కూడా ముఖ్యమని గ్రహించిన ఈ బ్యూటీ సోషల్ మీడియా వేదికగా ఫ్యాషన్ ప్రియులను అలరిస్తోంది. డ్రగ్స్ కేసు నుంచి ఇద్దరు టాప్ హీరోయిన్లు గ్రేట్ ఎస్కేప్! సోషల్ మీడియాలో తనకు ఉన్న ఫాలోయింగ్ తగ్గకుండా ప్రగ్యా ఎంతో జాగ్రత్త పడుతోంది. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్స్, ఫిట్‌నెస్ వీడియోలు ఇప్పుడు వైరల్ అవుతున్న ఈ బ్లాక్ డ్రెస్ ఫోటోలు చూస్తుంటే..త్వరలోనే ఏదో ఒక భారీ ప్రాజెక్టుతో మళ్ళీ వెండితెరపై మెరుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .